జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.

వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763



సంపుటి 15 సంచిక 361 విశాఖపట్నం | గురువారం 15 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00


# నేటి నుండి అసెంబ్లీ సమావేశాలు

## పాలన వికేంద్రీకరణ, పరిపాలన సంస్కరణలపై చట్టసభలు వేదికగా విస్తృత చర్చకు ప్రభుత్వం సిద్ధం


## అప్పులు, పెట్టుబడులు, వృద్ధి రేటు, ఇసుక, పోలవరం, మద్యం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, మహిళా సాధికారితపై చర్చ




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశా లు సెప్టెంబర్ 15వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. మూడు రాజధానుల అంశంపై మరోసారి ఈసమావేశాల్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో అసెంబ్లీ సమావేశా లు విజయవం తం అయ్యేలా తీసు కోవల్సిన చర్య లపై శాసనసమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, శాస నసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధి కారులు, పోలీసు ఉన్నతాధికారుల తో అమరావతి శాసనసభ కమిటీ హాలులో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసం దర్భంగా అధికారులకు కీలక ఆదే శాలు జారీచేశారు. శాసన మండలి, శాసన సభా సమావేశాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేయాలని కోరారు. గత సమావేశాల్లో, ప్రస్తుతం సభ్యులు అడిగిన ప్రశ్నలన్నింటికీ సరైన సమాధా నాలను సకాలంలో అందజేయాలని అన్ని ప్రభుత్వ శాఖల కార్యదర్శులకు సూచించారు. సమావేశాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. శాసనమండలి ఛైర్మన్ మోషేను రాజు, శాసనసభాపతి తమ్మినేని సీతారాం వేర్వేరుగా మాట్లాడుతూ.. సభ్యులు అడిగే ప్రశ్నలకు సకాలంలో సరైన సమాధానాలను అందజేస్తూ వారి గౌరవాన్ని కాపాడాల్సి భాధ్యత అధికారులపై ఉందన్నారు. అటు వంటి సత్సాంప్రదాయం కొనసాగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గత సమావేశాల్లో గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలలో కొన్నింటికి ఇంకా సమాధానాలు అందజేయాల్సి ఉందని, ఆ సమాదానాలను కూడా ఈ సమావేశాల్లో అందజేయాలని సూచించారు. మాజీ MLCల మెడికల్ బిల్లుల చెల్లింపుపై ఆర్థిక శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మోషేను రాజు అధికారులను కోరారు. పలు ఆరోగ్య సమస్యలతో బాధపడే మాజీ ఎం.ఎల్.సి.లకు అందజేసే ఔషధాలను వారు నివశించే ప్రాంతాల్లోనే అందజేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.

# చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ భేటీ..

## అసెంబ్లీలో ప్రస్తావించే అంశాలపై చర్చ



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన ఇవ్వాల (బుధవారం) పార్టీ శాసన సభాపక్ష భేటీ జరిగింది. మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాల్లో టీడీపీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ జరిపారు. శాసనసభా సమావేశాల్లో మొత్తంగా 15 అంశాలను లేవనెత్తాలని టీడీఎల్పీ నిర్ణయించినట్టు సమాచారం.. ఇక.. అమరావతిలో అక్రమాల పేరిట కేసులు నమోదు చేస్తున్న తీరుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని టీడీఎల్పీలో తీర్మానించారు. రైతులు చేపట్టిన మహాపాదయాత్ర నేపథ్యంలో అమరావతిలో అక్రమాలని సీఐడీ తాజాగా అరెస్ట్లకు దిగిన విషయాన్ని ప్రధానంగా ప్రస్తావించాలన్నారు. అసలు ఎలాంటి లావాదేవీలే జరగని అంశాలపై కేసులేమిటని టీడీఎల్పీ ఆగ్రహం వ్యక్తం చేసింది. తప్పుడు కేసులు పెడుతున్న సీఐడీ అధికారులపై ప్రైవేట్ కేసులు వేసే విషయంపైనా ఈ భేటీలో చర్చ జరిగింది.

# మళ్లీ ఉగ్రరూపం దాల్చిన గోదావరి..

## ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద పెరుగుతున్న నీటి మట్టం




భద్రాచలం, ప్రజాపాలన ప్రతినిధి: గోదారమ్మ మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు..ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ఉప్పొంగి ప్రవహిస్తోంది. భద్రాచలం దగ్గర నీటిమట్టం అంతకంతకూ పెరుగుతుండటంతో మొదటి ప్రమాద హెచ్చరిక కంటిన్యూ అవుతోంది. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు అధికారులు. అటు బాసర దగ్గర శివలింగాలను అభిషేకిస్తూ పరుగులు పెడుతోంది గోదారమ్మ.. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ దగ్గర కూడా వరద పోటెత్తుతోంది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 9.36 లక్షల క్యూసెక్కులు పైగా నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. అధికారులు. ఇవాళ మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశముంది.మరోవైపు చింతూరు దగ్గర 32 అడుగులు దాటింది శబరి నీటిమట్టం. అటు విశాఖ ఏవోబీలోనూ భారీ వర్షాలు పడుతున్నాయి. సీలేరు, శబరి నదులకు భారీగా వరద వచ్చి చేరుతోంది. మోటు–తిప్పాపురం హైవే మీద వరదనీరు ప్రవహిస్తోంది. ఏపీ–ఒడిశా–ఛత్తీస్‌గఢ్ మధ్య రాకపోకలకు అంతరాయమేర్పడింది.

# ఆక్రమణదారులపై హైకోర్టు కొరడా




అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని భవనాలు నిర్మిస్తున్న ఆక్రమణదారులపై హైకోర్టు కొరడా ఝులిపించింది. ఏలూరు జిల్లా కలిదిండి మండలం సర్వే నెం.445లో 2.52 ఎకరాల ప్రభుత్వ స్థలం ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారంటూ చాపత్తిన రాజు అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, డీవీఎస్ సోమయాజుల ధర్మసనం విచారణ చేపట్టింది. ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్.. పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలంలో ఆక్రమదారులు భవనాలు నిర్మిస్తున్నారని.. దీనిపై చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి తహసిల్దార్ నివేదించినా చర్యలు తీసుకోలేదని కోర్టుకు శ్రవణ్ కుమార్ తెలిపారు. దీంతో ఆక్రమణలపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. తక్షణమే ఆ భూమిని కూడా స్వాధీనం చేసుకోవాలని సూచించింది.

# కుప్పం నియోజకవర్గంపై వైసీసీ కసరత్తు..

## ఈనెల 22న సీఎం వైఎస్ జగన్ పర్యటన



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రాలను పర్యటిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలని వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. ఈనెల 22న కుప్పం పర్యటన సందర్భంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కుప్పం మున్సిపాలిటీలో రూ.66 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామిలు పరిశీలించారు. హెలిపాడ్, బహిరంగ సభ స్థలాలను పరిశీలించారు. చేయూత కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొనున్నారని మంత్రులు వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడిపై కీలక వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణానదిపై ఇన్నర్‌రోడ్డు బ్రిడ్జ్‌ను సందర్శించిన కేంద్రమంత్రి



ఎన్టీఆర్,ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలోని గొల్లపూడి వద్ద కృష్ణా నదిపై ఇన్నర్ రోడ్డు బ్రిడ్జ్‌ను కేంద్రమంత్రి నారాయణస్వామి బుధవారం ఉదయం సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణంలో పలు సమస్యలను గుర్తించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. పొలాలు, ఇల్లు కోల్పోయిన వారు తమకు సర్వీస్ రోడ్డు కావాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రం నడిబొడ్డున ఉందనే అమరావతిని రాజధానిగా కొనసాగించి అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించినట్లు తెలిపారు. అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో నిధులు కేటాయించిందన్నారు. అమరావతి కేంద్రంగా మూడు జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గతంలో సహకారం అందించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోకుండా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి మందగించిందని విమర్శించారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టవద్దని... అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవుపలికారు. బ్రిడ్జి నిర్మాణంలో పొలాలు, ఇల్లు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చూపించాలని కేంద్రమంత్రి నారాయణ స్వామి తెలిపారు.




# జిల్లాలో ముఖ్యమంత్రి హామీలు నేరవేర్చుటకు కార్యాచరణ రూపొందించాలి

## గుడివాడలో టిడ్కో లబ్ధిదారులకు సత్వర బ్యాంకు రుణాలు మంజూరు మేళా నిర్వహించాలి: కలెక్టర్

మచిలీపట్నం కలెక్టరేట్ :14 సెప్టెంబర్ ప్రజాపాలన:కృష్ణాజిల్లాలో ముఖ్యమంత్రి హామీలు అమలు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లో వివిధ శాఖాధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఎంత వరకు అమలయ్యాయి పనుల వారీ హామీలు సమీక్షించారు.ముఖ్యమంత్రి హామీలుఆచారణలో పెట్టడానికి జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకుసంబంధించిన ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి పంపే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ముఖ్యంగా గత నెలలో ముఖ్యమంత్రి పెడన వచ్చిన సందర్భంలో ఇచ్చిన హామీలు సుమారు 106కోట్లు అభివృద్ధికి సంబంధించి పనుల వారీ సమీక్షించారు. పెడన నియోజక వర్గంలో ప్రతి ఇంటికిత్రాగునీటి కుళాయి ఏర్పాటు, బంటుమిల్లి, గూడూరులలో డ్రైనేజి వ్యవస్థ అభివృద్ధి పెడనమున్సిపాలిటీ పరిధిలో రామరాజు కెనాల్ వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మించి సిసి రోడ్డు ఏర్పాటుచేయుట, చినగొల్లపాలెం బ్రిడ్జి వద్ద నుండి పడతడిక గ్రామం వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం నియోజక వర్గంలో ఆర్ అంబ్బి రోడ్ల మరమ్మత్తుల సింగాయిపాలెం-బంటుమిల్లి మధ్య బ్రిడ్జిపుననిర్మాణం, జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం మరియు కలెక్టర్ బంగ్లా నవీకరణ పనులుమంజూరుకు ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించి శాసన సభ్యులు ప్రతిపాదించిన అభివృద్ధి పనులునియోజక వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఏటిమోగ - ఎదురుమెండి మధ్య కృష్ణానదిపై 109 కోట్లనాబార్డు నిధులతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. మోపిదేవి మండలంలో బండికోళ్లలంక-తూర్పుపాలెం మధ్య కృష్ణానదిపై2,526 కోట్లతో బ్యారేజ్ నిర్మించుటకు పరిపాలన అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపడంజరిగిందన్నారు. చుక్కల భూములు సమస్య పరిష్కారానికి సిసిఎల్ఏ వారి నుండి అవసరమైనఆదేశాల కోసం పంపడం జరిగిందన్నారు.గన్నవరం నియోజక వర్గంలో ఇళ్ల స్థల పట్టాల మంజూరుకు 15,147 ధరఖాస్తులుపరిశీలించి అవసరమైన సర్వే నిర్వహించి సుమారు 6 వేల మంది అర్హులుగా గుర్తించినట్లు వీరికిఇళ్ల స్థల పట్టాలు మంజూరుకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే ఉన్న లేఅవుట్లలోకొంత మందికి స్థలాలు ఇవ్వవలసిన మిగత వారికి స్థలాల కోసం అవసరమైన భూమి గుర్తించిభూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. గన్నవరం విమానాశ్రయం విస్తరణలో భూములుకోల్పోయిన రైతుల సమస్యలు పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి, భూసేకరణకు, ఆర్అండ్అర్



ప్యాకేజికి ఎంత మొత్తం అవసరమో ప్రతిపాదనలు పంపాలన్నారు. కేసరపల్లి హౌసింగ్‌లేఅవుట్కు అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు ఏలూరు కాలువపై వంతెన నిర్మించుటకు ప్రతిపాదన తయారుచేయలన్నారు.గుడివాడలో టిడ్కో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు బ్యాంకు రుణాలు మంజూరులోసమస్యలు పరిష్కరించి సత్వరమే బ్యాంకు రుణాలు మంజూరు అయ్యేలా రెండు రోజులపాటుటిడ్కో మేళా నిర్వహించుటకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.గుడివాడలో టిడ్కో గృహాలకు అప్రోచోడ్లు ఏర్పాటుకు మౌలిక వసతుల కల్పనకు సంబంధించిపెండింగ్ పనులు వెంటనే చేపట్టాలని వారం వారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేసి సమీక్షిస్తారన్నారు.జిల్లాలో ప్రజాప్రతినిధులు గడప గడపకు కార్యక్రమంలో వచ్చే ప్రజల సమస్యలు సంబంధితఅధికారులకు పంపినట్లు వాటిపై వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, ఆర్ డివో ఐ. కిషోర్, గుడివాడ ఆర్ డివోపద్మావతి, పంచాయితీరాజ్ ఎస్ఈ ఈరాస్వామి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ సత్యన్నారాయణరాజు,జిల్లా ఆర్అండ్ అధికారి ఎ. శ్రీనివాస్, డిఎస్వో పార్వతి పాల్గొన్నారు.

# బహుజన హితం సీతామహాలక్ష్మి అభిమతం..

## ఉక్కుమహిళ గూడూరు సీతామహాలక్ష్మి

## తాను త్వరలో వి ఆర్ ఎస్ తీసుకోబోతున్నట్లు వివరణ...

**కారంచేడు పోరాటంలో నాటి చీఫ్ మినిస్టర్ నందమూరి తారక రామారావుకి ఎదురొడ్డి నిలబడి ,కత్తి పద్మారావు, బొజ్జ తారకం లాంటి మహనీయుల్ని జైలు నుంచి విడిపించి, మృత వీరులకు న్యాయం కోసం పోరాడిన నాటి యువకిశోరం గూడూరు సీతామాలక్ష్మి ఒక ‘‘ఉక్కుమనిషి ‘‘అని చెప్పటానికి సంతోషిస్తున్నాను.**

**డాక్టర్ శివ భాగ్యరావు బహుజన్ ఐఆర్ఎస్, వీఆర్ఎస్ చైర్మన్, స్నేహ గ్రూఫ్**



విశాఖపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: ఇక నేను ఉద్యోగిని కాదు,సామాజిక కార్యకర్తనే, ఈ మాటలు అన్నది ఎవరో కాదు, ఉద్యోగంలో ఉంటూనే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నాటి హేతువాద లక్ష్మి, నేటి గూడూరు సీతామహాలక్ష్మి ఇకనుండి సమాజ సేవకు ముఖ్యంగా బహుజన సేవకు అంకితమైన లక్ష్మి గా నిలవనుంది. భీమ్ సేన వార్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు వివి దుర్గారావు రిటైర్మెంట్ డిక్లరేషన్ ప్రోగ్రాం కార్యక్రమం లో తన ఆత్మీయ బంధు-మిత్రులు, సామాజిక ఉద్యమ- ఉద్యోగ సహచరులు, శ్రేయోభిలాషులతో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం విశాఖపట్నంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి ఒకప్పటి హేతువాద లక్ష్మి ఇప్పటి గూడూరు సీతామాలక్ష్మి మాట్లాడుతూ పదిహేను సంవత్సరాల క్రితం అవయవ దానం గురించి ఒక ఉద్యమాన్ని ప్రారంభం చేశానని, నేడు అది ఒక గొప్ప స్థాయికి చేరిందని,కారంచేడు ఉద్యమంలో హేతువాద లక్ష్మిగా తన సామాజిక ఉద్యమ నేపథ్యాన్ని తెలియజేస్తూ కారంచేడు ఉద్యమంలో పూర్తి కాలపు కార్యకర్తగా ఆరు నెలల పాటు చీరాలలో కారంచేడు శిబిరం లో పనిచేశానని, తీవ్రనిర్బంధం మధ్య 1985 అక్టోబర్ 27న ఇంటెలిజెన్స్ డిపార్ట్ మెంట్ కళ్ళు గప్పి 600 మంది స్త్రీలతో కలిసి

కారంచేడు బాధితులకు పునరావసం కల్పించాలి.కత్తి పద్మారావు విడుదల చేయాలి.

చెట్టు మీద కొంగ-ఎన్టీఆర్ దొంగ.

వియ్ వాంట్ జస్టిస్

చెంచు రామయ్యను అరెస్ట్ చేయాలి.

అసమర్థ ముఖ్యమంత్రి గద్దె దిగాలి అంటూ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు నివాసాన్ని ముట్టడించి చరిత్ర సృష్టించిన వీర వనిత హేతువాద లక్ష్మి అంటూ పలువురు ఆనాటి సంఘటనను ఉదాహరించారు.

# జనసేన బలం పెరుగుతోందా ..?




కాకినాడ, సెప్టెంబర్ 14,:ఏపీలో జనసేన బలం పెరుగుతున్న విషయం తెలిసిందే?కాకపోతే అనుకున్నంత స్థాయిలో జనసేన బలం మాత్రం పెరగడం లేదు. గత ఎన్నికల్లో కేవలం 6 శాతం ఓట్లు తెచ్చుకుని..ఒక సీటు గెలుచుకుంది?కానీ తర్వాత కాస్త జనసేన పుంజుకుంది. ఇప్పుడు జనసేనకు దాదాపు 5-6 సీట్లు గెలుచుకునే సత్తా ఉందని, 9 శాతం ఓట్లు వరకు పడతాయని తాజా సర్వేలు చెబుతున్నాయి. అయితే 9 శాతం ఓట్లతో జనసేన పెద్దగా సత్తా చాటలేదు. అలాగే ఆ పార్టీకి పూర్తి స్థాయి నాయకత్వ బలం లేదు. దీని వల్ల జనసేన పార్టీకి పెద్ద ఇబ్బంది అవుతుంది.అందుకే జనసేన బలం పెరగాలంటే వైసీపీ-టీడీపీల్లో బలమైన నాయకులని చేర్చుకోవాలి. కానీ పవన్ చేరికలపై ఇప్పటివరకు పెద్దగా ఫోకస్ పెట్టలేదు. దీంతో జనసేన అనుకున్నంత బలపడలేదు. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో పవన్ రూట్ మారుస్తున్నారు. వైసీపీ-టీడీపీల్లో అసంతృప్తిగా ఉన్న నేతలని జనసేనలోకి లాగే ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా వైసీపీని గట్టిగా టార్గెట్ చేసినట్లు కనిపిస్తోంది.ఇదే క్రమంలో తాజాగా రాజోలుకు చెందిన వైసీపీ నేత బొంతు రాజేశ్వరరావు జనసేనలో చేరేందుకు సిద్ధమయ్యారు. గత రెండు ఎన్నికల్లో బొంతు?వైసీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. గత ఎన్నికల్లో రాజోలులో జనసేన నుంచి రాపాక వరప్రసాద్ గెలిచిన విషయం తెలిసిందే. ఆ వెంటనే రాపాక వైసీపీలోకి వెళ్ళిపోయారు. దీంతో రాజోలు వైసీపీలో వర్గపోరు మొదలైంది. ఇదే క్రమంలో ఇటీవల రాజోలు ఇంచార్జ్‌గా రాపాకని పెట్టారు. నెక్స్ట్ సీటు కూడా ఆయనకే ఫిక్స్ అయింది.దీంతో ఎంతో కష్టపడిన బొంతుకు ఎదురుదెబ్బ తగిలింది. దీంతో ఆయన జనసేన వైపుకు వస్తున్నారు. సీటు హామీతోనే ఆయన జనసేనలోకి వస్తున్నారని తెలుస్తోంది. రెండుసార్లు ఓడిపోయిన సానుభూతి బొంతుపై ఉంది..అలాగే రాపాకపై తీవ్ర వ్యతిరేకత ఉంది. నెక్స్ట్ ఇక్కడ జనసేనకు గెలుపు అవకాశాలు ఉన్నాయి..టీడీపీతో పొత్తు ఉంటే భారీ మెజారిటీ ఖాయం..లేకపోయిన గెలుపు ఖాయమనే పరిస్తితి. ఆ మధ్య గుడివాడ, తెనాలి నియోజకవర్గాల్లో వైసీపీకి చెందిన కీలక నేతలు కూడా జనసేనలో చేరారు. ఇక నుంచి చేరికలు ముమ్మరం అయ్యే ఛాన్స్ ఉంది.

# ఉత్తరాంధ్రపై వైసీపీ ప్రభావం

విశాఖపట్టణం, సెప్టెంబర్ 14, :ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉంది..అయినా సరే ఇప్పటికీ వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులపైనే ఉంది. ఎలాగైనా మూడు రాజధానులని అమలు చేసి తీరుతామని అంటుంది. ఓ వైపు ఏమో అమరావతి కోసం ఆ ప్రాంత ప్రజలు రైతులు ఉద్యమం చేస్తున్నారు?ఇప్పుడు తాజాగా అమరావతి టూ అరసవెల్లి వరకు పాదయాత్ర చేస్తున్నారు. ఉత్తరాంధ్ర మీదుగా పాదయాత్ర జరగనుంది.ఉత్తరాంధ్రలో గాని అమరావతి రైతులకు మద్ధతు వస్తే?వైసీపీకి ఇబ్బంది అవుతుంది. అందుకే పాదయాత్ర ఖచ్చితంగా అడ్డుకుని తీరుతామని ఉత్తరాంధ్ర వైసీపీ మంత్రులు అంటున్నారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాల్లో మూడు రాజధానుల బిల్లు పెట్టి..ఎలాంటి న్యాయ సమస్యలు లేకుండా మూడు రాజధానులు ఏర్పాటు చేయడానికి వైసీపీ సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇలా చేయడం వల్ల మూడు ప్రాంతాలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యగా ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు న్యాయం జరుగుతుందనే కోణంలో వైసీపీ ఉంది.అలాగే ఆ రెండు చోట్ల రాజకీయంగా కలిసొస్తుందని జగన్ భావిస్తున్నారు. ఎలాగో రాయలసీమలో వైసీపీకి బలం ఎక్కువే. కానీ ఉత్తరాంధ్రలో టీడీపీకి బలం ఉంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వైసీపీ సత్తా చాటింది. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు కలిపి మొత్తం 34 స్థానాలు ఉంటే వైసీపీ 28 స్థానాలు గెలుచుకుంది..కేవలం టీడీపీ 6 స్థానాలు గెలుచుకుంది. అయితే ఇప్పుడు మూడు రాజధానులతో మళ్ళీ ఉత్తరాంధ్రలో మెజారిటీ సీట్లు గెలుచుకోవచ్చు అని, అక్కడ తమ గ్రాఫ్ తగ్గలేదని వైసీపీ భావిస్తుంది.ఈ సారి కూడా 25 సీట్లపైనే గెలుచుకోవాలని వైసీపీ చూస్తుంది. మరి మూడు రాజధానుల ప్రభావం ఉత్తరాంధ్రపై ఉంటుందా? లేక ఇప్పటివరకు ఆలస్యం చేసి, ఎన్నికల ముందు రాజధాని పెట్టడం వల్ల ఉత్తరాంధ్ర ప్రజలు వైసీపీని నమ్ముతారా? అంటే చెప్పలేని పరిస్తితి ఉంది. రాజకీయంగా ఏదైనా జరగొచ్చు. కానీ విశాఖలో రాజధాని ఏర్పాటు చేసినా చేయకపోయినా మాత్రం ఉత్తరాంధ్రలో వైసీపీ గ్రాఫ్ పడిపోయేలా ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఈ సారి వైసీపీకి టీడీపీ గట్టి పోటీ ఇస్తుందని చెబుతున్నారు.

# షుగర్ పేషంట్లకు టీటీడీ లడ్డూలు

తిరుమల, సెప్టెంబర్ 14,:భక్తులను కాపాడే ఆ దేవుడినే కొందరు అక్రమ సంపాదన కోసం వినియోగించుకుంటున్నారు. సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వరుడే కొలువై ఉన్న తిరుమలలోనే భక్తులు మోసపోతున్నారు. భక్తుల విశ్వాసాలను ఆసరాగా చేసుకుని దళారులకు తోడుగా మోసగాళ్లు ఇబ్బడిముబ్బడిగా దోచుకుంటున్నారు. శ్రీవారి దర్శనం పేరుతో భక్తులను మోసగిస్తూ నకిలీ వెబ్ సైట్లు ఎన్నో పుట్టుకొచ్చాయి. దర్శనం టికెట్ పేరుతో భక్తుల్ని నిండా ముంచుతున్నారు అలాంటి నకిలీ వెబ్‌సైట్ నిర్వాహకులు, సిబ్బంది. ఈ క్రమంలోనే మరో ఫేక్ న్యూస్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఈ సారి ఏకంగా శ్రీవారి లడ్డూ ప్రసాదం పేరుపై ఓ ఫేక్ న్యూస్ నెట్టింట తెగ చక్కర్లు కొడుతుంది.తిరుపతి తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఇన్‌చార్జి) ధర్మారెడ్డి భక్తుల సమస్యలను ఫోన్‌లో విన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రా రాష్ట్రం గుంటూరుకు చెందిన దశరథ రామయ్య అనే భక్తుడు మాట్లాడుతూ? తిరుపతి లడ్డూ ప్రసాదంలో చక్కెర కాస్త ఎక్కువగా ఉందని, నాలాంటి మధుమేహ రోగులకు అనుకూలంగా లడ్డూ ప్రసాదం అందజేస్తే బాగుంటుందని అభ్యర్థించారు. అలాగే డయాబెటిక్ పేషెంట్లకు ప్రత్యేకంగా లడ్డూ తయారీ, సరఫరాపై నిర్ణయం తీసుకుంటామని అధికారి ధర్మారెడ్డి సమాధానమిచ్చారు. దీంతో డయాబెటిక్ పేషెంట్ల కోసం తీయని లడ్డూను తయారు చేసి అందిస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వేగంగా వ్యాపించాయిఅయితే ఈ సమాచారం సరికాదని, దీనిపై వస్తున్న వార్తలన్నీ పుకార్లేనని తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది. సంతృప్తి చెందిన లడ్డూ పేటెంట్ పొందిందని, షుగర్ ఫ్రీ లడ్డూను అందించడం పేటెంట్‌ను ప్రశ్నార్థకంగా మారుస్తుందని కూడా నివేదించబడింది. అలాగే డయాబెటిక్ పేషెంట్ల డిమాండ్ మేరకు షుగర్ ఫ్రీ లడ్డూ అందజేస్తే.. మరికొందరు భక్తులు మరేదైనా కారణంతో మరికొంతమంది ప్రసాదం కావాలని కోరతారని దేవస్థానం వివరించింది.

## జాతీయ హిందీ దినోత్సవం వేడుకలు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: చేబ్రోలు మండలం శేకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీ బత్తుల ముత్యాలరావు గారి అధ్యక్షతన జరిగినది . పాఠశాల హిందీ ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావు కార్యక్రమాల యొక్క ఉద్దేశాలను, హిందీ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియపరిచినారు. ప్రధానంగా దేశంలో హిందీ భాష వచ్చిన వారు అనేక రంగాల్లో మంచి స్థానంలో ఉన్నారని హిందీ భాష అనేక ఉద్యోగాల అవకాశాలకు జీవనోపాధి పెంపొందించుటకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకొనుటకు బాగా ఉపయోగపడుతుందని హిందీ ఉపాధ్యాయుడు దాసరి శ్రీనివాసరావు తెలిపినారు అదేవిధంగా విద్యార్థి దశలోనే ప్రాథమిక ,మాధ్యమిక ,రాష్ట్ర ,ప్రవీణ కోర్సులు గాని నేర్చుకున్నట్లయితే హిందీ ఉపాధ్యాయులుగా రాణించవచ్చునని,హిందీ భాషలో ప్రావీణ్యం సంపాదించడం వలన ఉత్తర భారతదేశం ప్రాంతంలో అనేక ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని కాబట్టి విద్యార్థులు ఉన్నత పాఠశాల స్థాయి నుండి హిందీ భాష పట్ల మక్కువ చూపాలని ఇతర భాషల కంటే హిందీ భాష సులభంగా సరళంగా నేర్చుకోవచ్చునని తగు ఉదాహరణలతో వివరించినారు. ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడుబత్తులముత్యాలరావు మాట్లాడుతూ దేశంలో అనేక ఉత్సవాలు జరుపుకునేటువంటి క్రమంలో తెలుగు భాషా దినోత్సవం తో పాటు మన పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు మరియు ఈరోజు జరుపుకుంటున్న హిందీ దివస్ చాలా ముఖ్యమైనటువంటి వేడుకని ప్రధానంగా ఉన్నత పాఠశాల స్థాయి నుంచి హిందీ పట్ల ఆసక్తి చూపుచూ కేవలం పాస్ మార్కులు అనే అంశంతో కాకుండా ఉన్నతమైన మార్కులు సాధించే విధంగా విద్యార్థులు మక్కువ చూపుతూ అవగాహనతో మంచి మార్కులతో రాణించాలని కోరినారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డిబేట్, కాంపిటీషన్ హిందీ పాటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేయుట జరిగినది. కార్యక్రమంలో పెరికల సత్య క్రాంతి బాబ్జి ,బీవీడీ కిషోర్, పాగోలుశివ కోటేశ్వరరావు ,గురజాల శ్రీనివాసరావు ,డి వసంత లక్ష్మి ,వై కళ్యాణి అమిరిశెట్టి నరేంద్ర ,పి రాధ ,కే జయసుధ పాల్గొన్నారు పాఠశాల విద్యార్థులు ఆలపించినటువంటి హిందీ గేయాలు అందరిని ఆకట్టుకున్నవి.

## మళ్లీ ఉగ్రరూపం దాల్చిన గోదావరి..

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలను వణికిస్తున్నాయి జోరు వానలు. ప్రాణహిత, ఇంద్రావతి నుంచి వరద పోటెత్తుతోంది. వరంగల్-ఏటూరు నాగారం మధ్య కటాక్షపూర్ దగ్గర జాతీయరహదారిపై పరిస్థితి ప్రమాదకరంగా మారింది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. నిత్యావసరాల కోసం ప్రమాదకరంగా మారిన వాగులను దాటాల్సిన పరిస్థితి. పంటలు నీటమునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.కొమురంభీం జిల్లాలో కుండపోత వానలకు కాగజ్‌నగర్ మండలంలోని అందవెల్లి బ్రిడ్జ్ మరింత కుంగింది. గత నెలలోనే ప్రమాదకర స్థితికి చేరిన వంతెన..ఇప్పుడు మరింత కుంగింది. నెల రోజులుగా దహేగాం - కాగజ్ నగర్ మండలాల మధ్య వాహనాలను నిలిపివేశారు అధికారులు. అయినా స్థానికులు కాలినడకన రాకపోకలు సాగిస్తున్నారు.ములుగు జిల్లాలో భారీ వర్షాలకు బొగత జలపాతానికి వరద పోటెత్తింది. జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. సమీప ప్రాంతాలు జలమయమయ్యాయి.పరిస్థితి ప్రమాదకరంగా మారడంతో పర్యాటకులకు నోఎంట్రీ బోర్డ్ పెట్టారు.4 రోజులుగా ఎడతెరిపి లేకుండా పడుతున్న వానలకు తోడు..ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. దీంతో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు అధికారులు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## కుప్పం నియోజకవర్గంపై వైసీసీ కసరత్తు..

(మొదటి పేజీ తరువాయి)

40 వేల దొంగ ఓట్లతోనే చంద్రబాబు ఇప్పటి వరకు కుప్పంలో గెలుస్తూ వచ్చారు. బీసీల ఓట్లతో కుప్పంలో గెలిచిన చంద్రబాబు రైతులకు చేసిందేమి లేదని అన్నారు. కుప్పంలో వైసీపీ జెండా ఎగరాలి. కుప్పం ప్రజలు నాన్ లోకల్ అయిన చంద్రబాబును ఈ దఫా ఓడించి, లోకల్ గా ఉంటున్న భరత్ ను గెలిపించాలి. భరత్ గెలిస్తే మంత్రి అవుతారు. జగన్ పరిపాలనలో ప్రజలు మేల్కొన్నారు. 22న సీఎం జగన్ కుప్పం పర్యటన విజయవంతం చేయండి అంటూ పిలుపునిచ్చారు. కుప్పం నుండి సీఎం చేతుల మీదుగా చేయూత కార్యక్రమం ప్రారంభం కానుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి వివరించారు.

## హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చిన ఉద్యోగులకు వసతి పొడిగింపు

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగుల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నుంచి అమరావతికి తరలివచ్చిన ఉద్యోగులకు ఉచిత వసతి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. వచ్చే జూన్ 26 వరకు వసతి పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ వసతి పొడిగింపుపై ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో జూలైలో ఫ్లాట్లను వదిలి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిపై ఉద్యోగుల్లో గందరగోళం నెలకొంది. ఈ విషయాన్ని సెక్రటేరియట్ ఉద్యోగులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ప్రభుత్వం వసతి సదుపాయన్ని రెండు నెలల పాటు పొడిగించింది. తాజాగా వచ్చే ఏడాది జూన్ 26 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



## రక్త దానం చేసిన వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపిన రోగి కుటుంబ సభ్యులు



పోరుమామిళ్ల ప్రజాపాలన ప్రతినిధి: పట్టణంలోని సెప్టెంబర్ 14 వ తారీఖున ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాశి నాయన మండల నరసాపురం గ్రామస్తురాలైన ఖాజాబీ కు ఆపరేషన్ నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా పేషంట్ బంధువులు పోరుమామిళ్ల రక్తాతల గ్రూప్ ని సంప్రదించగా, వెంటనే స్పందించిన పోరుమామిళ్ల రక్తదాతల గ్రూప్ అడ్మిన్ రసూల్ వారి గ్రూపులో స్వచ్ఛంద సేవకులేనా షేక్ షరీఫ్ రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా అత్యవసరంగా రక్తానం చేసిన షరీఫ్ కు పోరుమామిళ్ల రక్తదాతల గ్రూప్ అడ్మిన్ రసూల్ కు ఖాజాబీ వారి కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ రసూల్ మాట్లాడుతూ పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రిలో బ్లడ్ బ్యాంక్ సంబంధించిన అన్ని పరికరాలు సదుపాయాలు ఉన్నపటికీ వాటిని వాడుకలోకి తీసుకరకపోవడం చాలా దురదృష్టకరం దీనితో పోరుమామిళ్ల పట్టణా ఆసుపత్రులకు వచ్చిన ప్రజలు అత్యవసరంగా రక్తం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలపై ఆధారపడవలసి వస్తుందని తెలిపారు.

## ప్రజలు తెలిపిన ప్రతి సమస్యకి పరిష్కారం చూపించే దిశగా చర్యలు చేపడతాం ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు





నందిగామ సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మం డలపరిధిలో కేతవీరునిపాడు గ్రామ సచివాలయంలో గ్రామపంచాయతీ అధికారులు , వాలంటీర్లు –సచివా లయం ఉద్యోగులతో బుధవారం ఆయన ప్రత్యేక స మావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కేతవీరునిపాడు సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తయిం దని , గ్రామంలో ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కా రానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాల ని అధికారులను ఆదేశించారు , గ్రామాల అభివృద్ధిలో భాగంగా ఒక్కో సచివాలయానికి ముఖ్యమంత్రి వైయ స్ జగన్మోహన్ రెడ్డి రూ.20 లక్షల నిధులు మం జూరు చేస్తున్నారని, ఆ నిధులతో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిం చాలని తెలిపారు , సచివాలయాల పరిధిలో చేపడు తున్న అభివృద్ధి పనులపై తప్పనిసరిగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని చెప్పారుపనులలో అలసత్వం వహిస్తున్నట్లు ఫిర్యాదులు అందితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని తెలిపా రు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెలకుదిటి శిరీష శివనాగేశ్వరరావు , ఎంపీపీ సుందరమ్మ , మాజీ మా ర్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోనెల సీతారామయ్య తదిత రులు పాల్గొన్నారు

## పెద్దబాజీ కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పుడు అం డగా ఉంటుందని ఏపీ పీఎస్సీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్



కంచికచర్ల సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి:మం డ ల పరిధిలోని కీసర గ్రామానికి చెందిన బిసి మైనార్టీ నాయకులు షేర్ పెద్ద బాజీ గత నెల ఒకటవ తేదీ అ నారోగ్యంతో మృతిచెందగా బాజీ కుటుంబ సభ్యుల ను మనోహర్ బుధవారం పరామర్శించి బాజీ చిత్రం పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాజీ మృతి జ నసేన పార్టీకి తీరని లోటు అన్నారు గతంలో బాజీ జ నసేన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు అలాగే బాజీ పిల్లల చదువుకు జనసేన పార్టీ అన్ని విధాల సహాయ సహకారం అందిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కంచికచర్ల పట్టణ అధ్యక్షులు నా యిని. సతీష్, చిన్న బాజీ, మస్తాన్ , షాభాష, షేక్. పం డు, కీసర జనసేన పార్టీ కార్యకర్తలు కనపర్తి.సాయి, రామిరెడ్డి, వెంకట్రావు, గోపి,పాపట్ల. వెంకట్, చలమా ల. శ్రీను, ఆకుల. గోపికృష్ణ, తేజ, మల్లికార్జునరావు, బె ల్లంకొండ. విజయ్ కుమార్, ఖిల్లా. రాజేష్, మధన్, ప సుపులేటి. శ్రీనివాసరావు,మురళి

## శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన కరపత్రికలు ప్రారంభించిన శ్రీ హిమాలయ గురూజీ



వినుకొండ సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): దసరా శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా వినుకొండ మండలం విఠంరాజుపల్లి వద్దగల శాంతి ఆశ్రమం ట్రస్ట్ వారు సాయి బృందావనం ఆవరణలో ఈరోజు పూజ శ్రీ హిమాలయ గురూజీ చేతుల మీదగా శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవ ఆహ్వాన కరపత్రికలు ప్రారంభించారు. అనంతరం ప్రెస్ నందు మాట్లాడుతూ ఈనెల 26 నుండి వచ్చే నెల 5వ తారీఖు వరకు 10 రోజులు మహా చండి యాగము జరుగును అని అలాగే దసరా నవరాత్రులలో అమ్మవారి దివ్య దశ అలంకారములు ప్రత్యేకంగా మట్టిచే ప్రకృతి సిద్ధంగా అమ్మవారి దశ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు సర్వలోక కళ్యాణార్థమై జరుపబడుతున్నాయి రైతులు వ్యాపారులు కార్మికులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భూగర్భ జలాలు పెరిగి ప్రకృతి ప్రచదనంతో పరవశించాలని చేయుచున్నాము కావున భక్తజన సమూహము ఈ మహోత్సవాలలో పాల్గొని ధన వస్తు సేవల రూపములలో మీ సహాయ సహకారం అందించి జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్తలు అయినటువంటి పెండ్యాల మోహన్ రావు కన్నెగండ్ల కోటేశ్వరరావు పెండ్యాల కాశి విశ్వనాథ్ చందోలు మల్లికార్జునరావు పెండ్యాల సురేష్ ముని రెడ్డి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కె ఇందాదుల కాన్ పై కేసు నమోదు చేయడం సిగ్గుచేటు: వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు



వినుకొండ సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): వినుకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కే నాయుడు పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ కె ఇందాదుల కాన్ పై కేసు నమోదు చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. అలానే రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ కె. ఇందా దుల్ల ఖాన్ పై కేసు నమోదు చేసినందున రాష్ట్ర ఏపీసీసీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా ఓ ప్రకటనలో ఖండించారు. కే ఇందాదుల ఖాన్ తన సొంత వ్యాపారాలు కాంట్రాక్టులు కోసము రాజకీయాలలోనికి రాలేదని కేవలం ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చారు గతంలో స్వర్గీయ రాష్ట్ర మంత్రి యు.ఎస్ నిజాంవలి పేరుతో కాలనీ ఏర్పాటు చేసి అందులో బీడీ కార్మికుల కోసం కమ్యూనిటీ హాల్ మరియు ఒక ఉర్దూ పాఠశాలను ఏర్పాటు చేశారు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాడు నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన అభివృద్ధి ఆదేశాలు జారీ చేస్తే స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో ఉర్దూ స్కూల్ బిల్డింగ్ కొలుస్తుంటే రాష్ట్ర పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కే ఇందాదుల్ల ఖాన్ జాయింట్ యాక్షన్ కమిటీ లో కాంగ్రెస్ పార్టీ తరపునుండి ఒక సభ్యుడుగా పాల్గొని అడ్డుపడినందుకు కె ఇందాదుల్ల కాన్ పై కక్ష సాధింపు కోసం కేసు నమోదు చేయడం సిగ్గుచేటని ఆర్కే నాయుడు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం కె ఇందాదుల్ల ఖాన్ పై పెట్టిన కేసు వెంటనే ఉపసంహరించుకోవాలని ఆర్కే నాయుడు డిమాండ్ చేశారు.

# త్వరలో అండర్ టన్నెళ్ళ పనులు పూర్తి



భీమవరం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలో నిర్మాణంలో ఉన్న అండర్ టన్నెళ్ళ పనులు త్వరలోనే పూర్తవుతాయని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రైల్వే ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో జరుగుతున్న అండర్ టన్నెళ్ళ పనులు ఇంకా పూర్తికాలేదని సెన్సార్లు బిగించేపనిలో ఉన్నారని తెలిపారు. గరగపర్రు రోడ్డులో త్వరితగతిన అండర్ టన్నెల్ పనులు జరుగుతున్నాయని రానున్న రోజుల్లో బైపాస్ రోడ్డు రైల్వేగేటువద్ద, ఉండి రైల్వేగేటువద్ద, కోడవల్లి రైల్వేగేటువద్ద ఆర్.యూ.బి పనులకు రైల్వేశాఖ అనుమతులు మంజూరుచేస్తుందని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ఆర్.వి.ఎన్ఎల్ మేనేజర్ శ్రీనివాసరావు, రైల్వే పిఎంసి కిషోర్, ఐఓడబ్ల్యూ విజయ్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పేదల జీవన ప్రమాణాలు మార్చేలా ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పాలన:ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: మండ లపరిధిలోని అంబారుపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ – ప్రజల సమస్యలను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు , గడపగడపకు మన ప్ర భుత్వం కార్యక్రమంలో తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒ క్క సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని , ప్రజలకు మంచి చేస్తున్న సీఎం జగన్ ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు , గ్రామంలోని ప్రతి గడ పకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థ మయ్యేలా వివరించి –పథకాల అమలుకు సంబంధిం చిన కరపత్రాలను అందజేశారు , సంక్షేమ పథకాలతో పాటు పలు అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు , రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐలపోగు రమాదేవి రామయ్య, జడ్పీటీసీ గాదెల బా బు, ఎంపీపీ సుందరమ్మ , వైస్ ఎంపీపీ అన్నం పిచ్చ య్య , పలువురు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## 5 కోట్ల 76 లక్షల అక్రమ మద్యం సీసాలను ధ్వంసం చేసిన పోలీస్ సిబ్బంది



నందిగామ సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ మరియు ఇతర ప్రాంతాల నుంచి తరలించే సుమారు ఐదు కోట్ల 76 లక్షల విలువచేసే 2.50లక్షల మద్యం సీసాలను ప్రభు త్వ ఆధీనంలో ఉంచారు బుధవారంపెనుగంచిప్రోలు మండలం తోటచర్ల గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్నా ప్రైవేట్ ఫ్లాట్లో పట్టుకున్న అక్రమ మ ద్యం సీసాలను సుమారు నాలుగు కిలోమీటర్ల పొ డ వునా తీర్చారు అనంతరం విజయవాడ పోలీస్ కమి షనరేట్ కమిషనర్ క్రాంతి రానా టాటా పోలీస్ అధి కారుల సమక్షంలో రోడ్ రోలర్ లు మద్యం సీసాలను తొక్కించి ధ్వంసం చేశారు ఈ కార్యక్రమంలో రూరల్ డిసిపి మేరి ప్రశాంతి నందిగామ ఏసీపీ నాగేశ్వరరెడ్డి నందిగామ సీఐ కనకారావు జగయ్యపేట సీఐ చంద్రశే ఖర్ కంచికచర్ల సీఐ నాగేంద్రకుమార్ ఎస్ఐలు పాల్గొ న్నారు.

## గుడివాడ పట్టణ సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14: ఆర్సిపి రెడ్డితో కలిసి ,జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని వ్యాపార, వాణిజ్య తదితర సంస్థల్లో మూడు లక్షల మందికి పైగా కార్మికులు పనిచేస్తున్న వారికి కనీస వేతనం అందేలా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్మికులందరికీ కనీస వేతనం , కార్మిక వర్గాల సమస్యల పరిష్కారానికి ఈనెల 20వ తేదీన మచిలీపట్నంలోని కృష్ణా జిల్లా కలెక్టరేట్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వెంకటేశ్వరరావు తెలియజేశారు. ధర్నాలో కార్మిక వర్గాల పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 15, సెప్టెంబరు 2022

## వ్యవస్థల నిర్మాణంతోనే ప్రజాభ్యుదయం

ప్రపంచంలో అతి కొద్ది దేశాలు ఫెడరల్ వ్యవస్థ నిర్మాణంలో విజయం సాధించాయి. అందులో భారత్ ఒకటి. స్వాతంత్ర్యానంతరం పాలనా పగ్గాలు చేపట్టిన జాతీయోద్యమ సారథులు భారతీయ ప్రత్యేక పరిస్థితులకు అనుగుణమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు నడుం కట్టారు. నాటి నేతల ప్రయత్నాల ఫలితంగా దేశం ఆహార రంగంలో స్వయంపోషకం కావడంతో పాటు, నేడు ప్రపంచంలోనే ఆహార ఎగుమతిదారుగా కీలకస్థానం పొందింది. యువ జనాభా అధికంగా ఉన్న కారణంగా అపార వృద్ధి అవకాశాలు కల దేశంగా ఆవిర్భవించింది. సేవారంగంలో దేశం అతి పెద్ద ముందంజను సాధిస్తోంది. దేశంలో సగటు ఆయు ప్రమాణం, అక్షరాస్యత పెరిగాయి. తలసరి ఆదాయం పెరిగింది. జీవన ప్రమాణాలు పెంపొందించడానికి అవసరమైన విద్య, వైద్యం, ఆహార భద్రత, ఉపాధి కల్పనా, నైపుణ్యాల మెరుగుదల వంటి వాటిపై ప్రభుత్వాలు ఇప్పుడిప్పుడే దృష్టి సారిస్తున్నాయి. స్వాతంత్ర్యానంతరం వయోజన ఓటు హక్కు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ఓ చక్కని పీఠిక, ఎన్నికల సంఘంలాంటి రాజ్యాంగ సంస్థలు, న్యాయవ్యవస్థకు స్వయంప్రతిపత్తి – ఈ అంశాల్ని మినహాయిస్తే రాజ్యవ్యవస్థ మన నూతన రాజ్యాంగంలో కూడా యథాతథంగా, కేంద్రీకృతంగానే కొనసాగుతోంది. 1946లో తొలుత వికేంద్రీకరించిన అధికారంతో, ఫెడరల్ రాజ్యాంగాన్ని ఏర్పరుచుకోవాలని అంగీకరించిన నాయకులు దేశ విభజన కారణంగా మనసు మార్చుకుని కేంద్రీకృత పాలన వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. అందుకే రాష్ట్రాలను ఏర్పరిచినా, వాటికి పరిమితమయిన అధికారాలను ఇచ్చి వాటి మీద యూనియన్ ప్రభుత్వానికి పెత్తనం ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ కాలంలో చట్టసభలలో అధికారంలో ఉన్నవారికి కేంద్రీకృత అధికారంలో ఉన్న మజా ఏమిటో తెలిసింది. ఎన్నికలలో విపరీతమయిన ఖర్చు పెట్టి గెలవటం, అంతకు ఎన్నో రెట్లు ప్రతిఫలంగా రాబట్టడం ఆనవాయితీ అయ్యాయి. వీటికి తగ్గట్టు ప్రభుత్వ మనుగడ చట్టసభ సభ్యుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంది. వీటన్నిటి వల్ల ఒకవేళ అధికార వికేంద్రీకరణ పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు మక్కువ ఉన్నా దాన్ని ఆచరణలోకి తేవడం అసాధ్యమయింది.

నిరంతర అభద్రతాభావంతో అధికార పోరాటంలో మునిగి తేలే నాయకుల పరిస్థితి అలా ఉండగా, అపరిమితమైన అధికారానికి, విశృంఖలత్వానికి అలవాటు పడ్డ పాలనా యంత్రాంగం, ఉన్నతాధికార వర్గం తొలి నుంచీ స్థానిక ప్రభుత్వాలను వ్యతిరేకిస్తూనే ఉన్నాయి. కేంద్రీకృత అధికార వ్యవస్థలో జవాబుదారీతనం లోపించడంతో అత్యధికులైన ఉద్యోగులకు అదే సుఖంగా ఉంది. పాలన వైఫల్యాల వల్ల నష్టపోతున్న సామాన్య జనాన్ని గురించి పట్టించుకువారే లేకపోయారు. మన రాజ్యాంగంలో 73, 74 సవరణల ద్వారా వేల పదాలను ఉపయోగించి చాలా నిస్సారమైన స్థానిక ప్రభుత్వాలకు రూపకల్పన చేశారు. స్థానిక ప్రభుత్వాల నిర్మాణం విషయంలో చాలా వివరంగా, నిక్కచ్చిగా, ఎలాంటి మార్పులు, మంచి ప్రయోగాలు, మెరుగుదలలకు తావులేకుండా కఠినమైన నిబంధనలు పెట్టారు. వాటి అధికారాల విషయంలో చాలా ఉదాసీనంగా వ్యవహరించారు. దీంతో స్థానిక ప్రభుత్వాలు ఏర్పడినా వాటికి తగిన అధికారాలు, వనరులు, సిబ్బంది మీద అజమాయిషీ లేక అవి ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యాయి. స్థానిక ప్రభుత్వాలకు అధికారాలు ఇవ్వడం కేవలం గాంధీజీ కన్న కలలు సాఫల్యం కోసమే కాదు, అది జాతి మనుగడకు, ప్రజాస్వామ్య పరిపుష్టికి, మన ఆర్థిక సౌష్ఠవానికి అవసరం అన్న స్పృహ మన పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. ఇదే సమయంలో అన్ని రంగాలలో పెరుగుతున్న అవినీతి జాడ్యం ప్రజాస్వామ్యానికి పెనుసవాలుగా మారింది. నేర రాజకీయం, హింసా సంస్కృతి, అవినీతి, మాఫియారీతి నేర సామ్రాజ్యాలు, ఎన్నికల అక్రమాలు, కులం పేరుతో ముఠాలు, ప్రైవేటు సైన్యాల ద్వారా తగాదాల పరిష్కారాలు, అధికారుల బదిలీలు, ప్రభుత్వ సిబ్బందిని సొంత సేవకులుగా వినియోగించుకోవడం, ప్రభుత్వ పనులపైన పూర్తి ఆధిపత్యం ఇవన్నీ మన వ్యవస్థలో కలగాపులగమైపోయాయి. అదేవిధంగా గవర్నర్ల నియామకాలు, వారి పక్షపాత ధోరణులు, అఖిల భారత సర్వీసులు, దేశ ఐక్యతకు సంబంధించిన విషయాలలో సమాఖ్యస్ఫూర్తి కొరవడింది. అలాగే దేశంలో వివిధ ప్రాంతాల మధ్య పెరుగుతున్న ఆర్థిక అసమానతలు జాతి భవిష్యత్తు పట్ల ఆందోళనను కలిగిస్తున్నాయి. ప్రాథమిక విద్య, కనీస నైపుణ్యాన్ని అందించే శిక్షణల విషయంలో భారత్ చాలా వెనుకబడి ఉంది. అత్యధిక సంఖ్యాకులకు కనీసం అక్షర జ్ఞానం, సంపద సృష్టించే నైపుణ్యం లేకుండా ఇంతవరకు ప్రపంచంలో ఏ పెద్ద దేశం అభివృద్ధిని సాధించలేదు. విద్యాభివృద్ధికి కృషి చేయడం పోయి అంకెల గారడీతో ప్రజల్ని మభ్యపెట్టడం ప్రభుత్వాలకి అలవాటయిపోయింది. ఇదే సందర్భంలో వైద్యం పేదలకు అందని ద్రాక్ష పండు అయింది. డాక్టర్లు లేక, కనీస సదుపాయాలు లేక లక్షలాది సామాన్యులు ఎన్నో వెతలకు గురవుతున్నారు. కోట్లాది సామాన్యులు కనీసం రోగనిరోధక టీకాలు అందక అంటువ్యాధులకు గురవుతున్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స కావాలంటే లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. కరోనా అనుభవాలు మనకు ఎన్నో గుణపాఠాలు నేర్పాయి. కానీ మన పాలకులకు చీమకుట్టినట్టైనా లేకపోవడం విచారకరం. అయితే ప్రతి సమస్యకు పరిష్కారాలున్నాయి. ఆ పరిష్కారాలకు కావలసిన వనరులు, శక్తి సామర్థ్యాలు మనకున్నాయి. కావాల్సిందల్లా చిత్తశుద్ధి, సంకల్పబలం, మంచి పాలన, నిజాయితీతో కూడిన రాజకీయం. ఆచరణాత్మకంగా మానవ వనరుల అభివృద్ధికి అను వైన పాలనా వ్యవస్థను ఏర్పరచకుండా, దేశమంతటా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో త్వరితగతిన మౌలిక సదుపాయాల్ని కల్పించకుండా, ప్రజాస్వామ్యంలో గాని, నిరంకుశ రాజ్యంలో గాని అభివృద్ధి అసాధ్యమని మన పాలకులు గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసి పాలనా సంస్కరణలను చేపట్టకుండా ఒక్క ఆర్థిక సంస్కరణల మీదే ఆధారపడితే దేశం విచ్ఛిన్నమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే దేశంలో వివిధ ప్రాంతాల మధ్య తీవ్రమైన ఆర్థిక అసమానతలున్నాయి. ఆర్థిక సంస్కరణలు సత్ఫలితాలను ఇవ్వాలంటే, పాఠశాల విద్యకు, ప్రాథమిక ఆరోగ్యానికి పెద్దపీట వేసి జనసామాన్యానికి వాటి నిర్వహణలో భాగస్వామ్యాన్ని, అధికారాన్ని కల్పించి, మానవ వనరుల అభివృద్ధి సమగ్రంగా జరిగే ఏర్పాట్లు చేయడం అత్యంత ఆవశ్యకం. గ్రామ ప్రాంతాల్లో మౌలిక రంగాలలో పెట్టుబడులను ప్రోత్సహించి, వ్యవసాయానుబంధ రంగాలలో, ఇతర గ్రామీణ రంగాలలో పారిశ్రామికీకరణకు మార్గం సుగమం చేయాలి. మౌలిక అవసరాలు, విద్య, ఆరోగ్యం, చట్టబద్ధ పాలన, శాంతిభద్రతలు, శీఘ్రగతిన న్యాయం... ఇవన్నీ నేడు సమాజానికి అత్యవసరం. అవి లేనిదే వేగంగా ఆర్థికాభివృద్ధి అసాధ్యం. ప్రజలు ఒక క్రమపద్ధతి ప్రకారం సమష్టిగా పనిచేయగలిగేలా, మంచిని ప్రోత్సహించి, చెడును నిరుత్సాహపరిచేలా వ్యవస్థలను నిర్మిస్తే మన దేశంలో అద్భుతాలు జరుగుతాయి. నేరస్తులు పదవులు పొందుతూ సమాజాన్ని భయాందోళనలకు గురిచేస్తున్నారు. చేసిన నేరాలకు జైళ్లలో శిక్ష అనుభవించవలసిన వాళ్ళు చట్టాలు చేసే మారాజులయితే ఇక ప్రగతి అసాధ్యం. ఈ దుస్థితి పోవాలన్నా, ప్రజలకు నిజమైన ఫలాలు అందాలన్నా దుష్పరిపాలనకు బదులు మంచి పాలన లభించాలి.

# భావ విప్లవాన్ని మోదీ సాధిస్తారా?



'ఒకప్పుడు తమ వలస రాజ్యాన్ని నడిపేందుకు బ్రిటిష్‌వారు రూపొందించిన పరిపాలనా వ్యవస్థే ఇప్పుడు ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని నిర్వహిస్తోంది. నాకు పాతికేళ్ల వయసు ఉన్నప్పుడు మా ముత్తాతలైన బ్రిటిష్ వలసవాదులు రాసిన చట్టాలను ఇక్కడ ప్రయోగిస్తున్నారు. ఇదే ఈ దేశానికి ఇప్పటికీ అత్యంత నష్టం కలిగిస్తోంది' అని భారతదేశంలో స్థిరపడ్డ ప్రముఖ బ్రిటిష్ జర్నలిస్టు మార్క్ టుల్లీ అన్నారు. బ్రిటిష్‌వారు భారత్‌ను దోపిడీ చేసేందుకు ఉపయోగించిన వలస కాలం నాటి చట్టాలను ఇప్పటి రాజకీయ నాయకులు కూడా ఉపయోగించుకుంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. భారతదేశంలో దాదాపు అయిదు దశాబ్దాలుగా జీవిస్తున్న మార్క్ టుల్లీ భారతీయ సంస్కృతికి ఇష్టపడి ఇక్కడే స్థిరపడ్డారు. ఆయన మన దేశం గురించి పలు పుస్తకాలు రాశారు. భారతదేశంలో వ్యవస్థల్ని ఆధునిక కాలానికి తగ్గట్లుగా ఉపయోగించుకోవడంలో భారతదేశ నేతల అసమర్థత వల్లే వలసపాలన వారసత్వం కొనసాగుతోందని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక అమెరికన్ ఆర్థికవేత్తను ఉటంకిస్తూ 'భారతదేశం విఫలమవుతున్న దేశం కాదు, కాలం చెల్లుతున్న పరికరాలతో కూడిన దేశం. మీకు ప్రభుత్వాలు ఉంటాయి, సంస్థలు ఉంటాయి. ప్రజాస్వామ్యానికి అవసరమయ్యే ప్రతి ఒక్కటీ ఉంటుంది. ప్రభుత్వం విధానాలను రూపొందిస్తుంది. అయితే అవి అమలు కావు. ఇది ఒక వ్యక్తి కుంచించుకుపోయిన భుజం లాంటిది. భుజం ఉంటుంది కాని విస్తరించలేదు' అని మార్క్ టుల్లీ అన్నారు. భారతీయులను బానిస మనస్తత్వం నుంచి విముక్తి చేసేందుకే ఢిల్లీలోని ఇండియాగేట్ వద్ద రాజ్‌పథ్ పేరును కర్తవ్యపథ్‌గా మార్చానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ప్రకటించిన నేపథ్యంలో మార్క్ టుల్లీ అభిప్రాయాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారతీయ జనతా పార్టీ భావజాలాన్ని మోదీ వలే అత్యంత సమర్థంగా సిద్ధాంతీకరించే శక్తి ఆ పార్టీ నేతల్లో మరెవరికీ లేదు. కాంగ్రెస్ ఈ దేశాన్ని ఏడు దశాబ్దాల పాటు ఏలినప్పటికీ వలస పాలన కాలం నాటి బానిస మనస్తత్వాన్ని మార్చలేకపోయారని తానే ఇప్పుడు దేశం రూపురేఖలు మార్చి నిజమైన స్వాతంత్ర్యం దిశగా నడిపిస్తున్నానని చెప్పేందుకు మోదీ శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నారు. తాను ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న సమయంలో ఆజాద్ హింద్ ఫౌజ్ జెండాను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎగురవేసిన క్షణాలు గుర్తుకు వచ్చాయని చెప్పిన మోదీ తనను ఎవరితో పోల్చుకుంటున్నారో ఊహించుకోవచ్చు. రహదారుల పేర్లను మార్చినంత మాత్రాన, విగ్రహాలను నెలకొల్పినంత మాత్రాన ఈ దేశంలో వలసపాలన వారసత్వాలు అంతరిస్తాయా అన్న విషయంపై చర్చ జరగాల్సి ఉన్నది. బ్రిటన్‌కు చెందిన మార్క్ టుల్లీ మాత్రమే కాదు, అనేకమంది మేధావులు ఈ దేశంలో చట్టాలు, వ్యవస్థలు, ఉపకరణాలను మార్చకుండా ఎలాంటి మార్పూ జరగదని పలు సందర్భాల్లో అభిప్రాయపడ్డారు. ఈ దేశంలోని ప్రభుత్వాధికారులలో అత్యధికులు తామే ఈ దేశాన్ని పాలిస్తున్నామనుకుంటారని, ప్రజలను తమతో సమానంగా కాకుండా తమ ముందు యాచించేవారుగా భావిస్తారని ఆ మేధావులు విమర్శించారు. ఉదాహరణకు బ్రిటిష్‌వారు నిర్మించిన ఇంపీరియల్ సివిల్ సర్వీస్ అనే ఉక్కు చట్రంలోంచే ఇండియన్ సివిల్ సర్వీస్ ఏర్పడింది. ఇందులో ఇండియన్ కానీ, సివిల్ కానీ, సర్వీస్ కానీ ఏమీ లేవని ఒక మేధావి ఏనాడో వ్యాఖ్యానించారు. అదే విధంగా ఇండియన్ పోలీసు సర్వీసు కూడా. భారతీయ ప్రజలకు సేవ చేసేందుకు కాకుండా బ్రిటిష్ సామ్రాజ్య ఆధిపత్యాన్ని కాపాడే లక్ష్యంతో రూపొందించిన పోలీసు వ్యవస్థనే మనం కొనసాగిస్తున్నామని, అందుకే తమ రాజకీయ యజమానుల ప్రయోజనాలను కాపాడే లక్ష్యంతో అణిచివేత ఈ వ్యవస్థ ప్రధాన స్వభావమైందని రెండవ పరిపాలనా సంస్కరణల కమిషన్ తెలిపింది. మన ఇండియన్ పీనల్ కోడ్ తొలి అధ్యాయమే నేరపూరిత కుట్ర, రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలతో ప్రారంభమవుతుంది. మహాత్మాగాంధీ, బాలగంగాధర్ తిలక్‌లను అరెస్టు చేసేందుకు ఉపయోగించిన రాజద్రోహ చట్టాన్ని ఇంకా కొనసాగించడం అవసరమా అని గత మేలో అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీరమణ ప్రశ్నించాల్సి వచ్చింది. రాజద్రోహమే కాదు బ్రిటిష్ ప్రభుత్వం రద్దు చేసిన పలు చట్టాలు ఇంకా మన దేశంలో కొనసాగుతున్నాయి.


1947 తర్వాత కేంద్ర సాయుధ పోలీసు బలగాల సంఖ్యను పెంచడం, రాజకీయ ఇంటెలిజెన్స్‌ను విస్తరించడం తప్ప పోలీసు వ్యవస్థలో జరిగిన మార్పులు ఏమీ లేవని హోం శాఖ మాజీ అధికారి కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. ఐపీసీలోనూ, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోనూ అరకొర మార్పులే జరిగాయి. జరిగిన మార్పులు కూడా అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగానికే ఎక్కువ తోడ్పడ్డాయని ఆయన అన్నారు. సిఆర్‌పిసిలో దర్యాప్తు, నేరాల విచారణ కంటే ఎక్కువ ప్రాధాన్యత పోలీసు బలగాలను ప్రయోగించడానికే ఇచ్చారని ఆయన చెప్పారు. అల్లర్లు జరిగాయన్న పేరుతో ప్రజలను శిక్షించడం, అణిచివేయడం, ప్రైవేట్ వ్యక్తులను ప్రత్యేక పోలీసు అధికారులుగా నియమించడం, ఎవరినైనా అరెస్టు చేసి కనీసం 24 గంటలు నిర్బంధించగలగడం వంటి విస్తృత అధికారాలు కల్పించారని సుబ్రహ్మణ్యం చెప్పారు. 1861లో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన పోలీసు చట్టం ఇంకా అమలు అవుతోంది. బ్రిటిష్ పాలనలో నెలకొల్పిన ఐబీ, స్పెషల్ బ్రాంచ్ ఇప్పుడు అవే రూపంలో అవే పనులు చేస్తున్నాయి. 1942లో భారత స్వాతంత్ర్యోద్యమాన్ని అణిచివేసేందుకు బ్రిటిష్ కాలంలో చేసిన ఆర్డినెన్స్ ఆధారంగా రూపొందించిన సాయుధ దళాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని క్రమక్రమంగా ఈశాన్య రాష్ట్రాల నుంచి కశ్మీర్‌కు విస్తరించారు. ఎప్పుడుపడితే అప్పుడు ఎవరిని అయినా కాల్చివేసే విచక్షణాధికారాలు ఉన్న ఈ చట్టం స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల తర్వాత కూడా దేశంలో కొన్ని ప్రాంతాల్లో అమలు అవుతోంది. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ తర్వాత బిజెపి పూర్వరూపమైన జనసంఘ్ భాగస్వామిగా ఉన్న జనతా పార్టీ ప్రభుత్వం నియమించిన జాతీయ పోలీసు కమిషన్ పోలీసు సంస్కరణలకు సంబంధించి ఎనిమిది నివేదికలను సమర్పించింది. పోలీసుల పనిలో రాజకీయ నేతల విచ్చలవిడి జోక్యాన్ని స్పష్టంగా పేర్కొంటూ రాజకీయేతర వ్యక్తుల పర్యవేక్షణలో భద్రతా కమిషన్లను నియమించాలని కోరింది. కానీ ఈ సిఫారసులను ఏ ప్రభుత్వమూ పట్టించుకోలేదు. ఆ తర్వాత రెబేరో, పద్మనాభయ్య, మాలిమత్ తదితర కమిటీల సిఫారసులూ కాలగర్భంలో కలిసిపోయాయి. పైగా కొత్త చట్టాలు, ఎన్ఐఏ వంటి కొత్త సంస్థలను పాత వ్యవస్థ ఆశించిన అణిచివేతను మరింత బలోపేతం చేసేందుకే నూతన ఆయుధాలుగా ఉపయోగించుకున్నారు కాని ప్రజాస్వామ్యం, ప్రజల స్వేచ్ఛ ఆరోగ్యవంతంగా పరిఢవిల్లేందుకు అవి దోహదం కాలేదు. మన జైళ్ల వ్యవస్థ కూడా బ్రిటిష్ కాలం నాటిదే. 1894 నాటి జైళ్ల చట్టమే మౌలికంగా మారకుండా ఇప్పుడు అమలు అవుతోంది. జైళ్లను మానవీయంగా మార్చేందుకు అనేక సంస్కరణల కమిటీలను నియమించినప్పటికీ జైళ్లు ఆధునిక నేర స్వభావ ఆలోచనా విధానానికి, సామాజిక సూత్రాలకు అనుగుణంగా మారలేకపోయాయి. సమాజంలో అణగారిన వర్గాలు, ఆదివాసీలు, దళితులు అత్యధిక సంఖ్యలో జైళ్లలో మగ్గుతున్నారని గణాంక వివరాలు చెబుతున్నాయి. మారుతున్న కాలానికి ప్రతిబంధకంగా ఉన్న వలస పాలననాటి పోలీస్, సివిల్, ఇతర అధికార వ్యవస్థల్ని, బ్రిటిష్ కాలం నాటి చట్టాల్ని సమూలంగా మార్చవలసిన అవసరమున్నది. ప్రధాని మోదీ ఆ కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే ఆయన భారతదేశాన్ని వలస పాలన కాలం నాటి బానిస మనస్తత్వం నుంచి విముక్తి చేసినట్లవుతుంది. ఈ వ్యవస్థలే కాదు, ఎన్నికలు నిర్వహించే ఎన్నికల కమిషన్, అవినీతిని, నేరాలను దర్యాప్తు చేసే సిబిఐ, సివిసి, ఈడీ లాంటి సంస్థలు ఒక రాజకీయ పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా కాక, స్వతంత్రంగా, ప్రజాస్వామికంగా పనిచేసేందుకు అవకాశం కల్పించాలి. అప్పుడే వలసపాలకుల స్వభావం నుంచి భారతదేశానికి స్వేచ్ఛను సాధించినట్లవుతుంది. ఎన్నికల్లో వేల కోట్లు ఖర్చు పెట్టి ప్రజాస్వామ్యాన్ని కొనుగోలు చేసే సంస్కృతిని మార్చినప్పుడే దేశాన్ని ఆధునికంగా మార్చేందుకు వీలవుతుంది. కుటుంబ, వారసత్వ పాలన నుంచి దేశాన్ని విముక్తి చేయాలన్న ఆలోచన సరైనదే. కానీ దేశంలో అధికారంలో ఉన్న అతి పెద్ద పార్టీ కేవలం ఒక వ్యక్తి జేబు సంస్థగా మారడం, మిగతా వ్యక్తులు అంతా ఆ వ్యక్తి చుట్టూ భజనపరుల్లా మారే పరిస్థితి ఏర్పడడం వారసత్వ పాలన కంటే ప్రమాదకరమైనది. కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంబం చుట్టూ తిరగడం ప్రశ్నించదగ్గ విషయమే. మరి 2024 ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ మోదీ తర్వాత ఎవరు, ఆయనకు ప్రత్యామ్నాయం ఎవరు అన్న చర్చ కొనసాగేందుకు బిజెపిలో ఎవరూ ముందుకు రాకపోవడం ఆశ్చర్యకరం. అంతే కాదు, ఆర్థిక విధానాలు, కార్పొరేటీకరణ కొందరు వ్యక్తులకు అనుగుణంగా జరగడం కూడా చర్చించాల్సిఉన్నది. ఇద్దరు వ్యాపారుల కోసమే మోదీ పనిచేస్తున్నారన్న రాహుల్ ఆరోపణలను నిర్దిష్టంగా ఖండించాల్సిన బాధ్యత వలసపాలన కాలం నాటి బానిసత్వం నుంచి విముక్తి కావాలనుకుంటున్నవారిపై ఉన్నది. విదేశాంగ విధానం విషయమేమిటి? అది స్వతంత్ర విధానమేనా అన్న చర్చ జరుగుతోంది, మోదీ అధికారంలోకి వచ్చాక గత ఎనిమిదేళ్లలో భారత విదేశాంగ విధానం పూర్తిగా అమెరికా కేంద్రీకృతంగా మారింది. అయినప్పటికీ మన అభ్యంతరాలను ప్రక్కన పెట్టి పాకిస్థాన్‌కు ఎఫ్%--%16 యుద్ధ విమానాల ఆధునికీకరణకోసం అమెరికా తాజాగా 450 మిలియన్ డాలర్ల విలువైన పరికరాలను సరఫరా చేసింది. ఇప్పటికైనా భారత్ మన విదేశాంగ విధానంలో వలసకాలపు అవలక్షణాలను వదిలించుకోవాలి. మన ప్రయోజనాలకు తగ్గట్లుగా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవాల్సి ఉన్నది. వలస మనస్తత్వం పోవాలంటే మన భావాల్లో, ఆచరణలో, నిర్ణయాల్లో, వ్యవస్థల ప్రక్షాళనలో మార్పు రావాలి కాని కేవలం రోడ్లూ, రాళ్లూ రప్పల పేర్లు మారిస్తే సరిపోదు.

## ఇల్లు

నిద్రలో ఉన్నాను..!
నా ఇల్లు మాయమైపోయింది
నాగరికత నడి బొడ్డున కట్టుకున్న
నా మొట్ట మొదటి ఇల్లు
కనుమరుగైపోయింది
గరుకు గోడల మీద చెక్కిన ఆనవాళ్లు
మాత్రమే
గుర్తుగా మిగిలాయి
రాతి చక్రాల బండి మీద అంతర్వాహిని
ప్రవహిస్తూ వెళ్ళిపోయింది
మా తాత చేతిలో పండిన నిప్పుతో
ప్రపంచం ప్రజ్వరిల్లింది
కళ్ళతో వేట వేళ్లే ఆయుధాలు
ఏ దేశపు జాతీయ మృగమైనా
మా ఇంటి కూర దాకలో
మూడు రోజులు కూరలాగా
మారిపోయేది
వేల కన్నుల వయ్యారి నెమలి
మా ఇంటి ముఖచిత్రం
ఏ జాతి పూవు ఈ ఇంటి పెరట్లో
వాడిపోనేలేదు
అంత అందమైన మా ఇల్లు
ఉన్నట్టుండి మాయమైంది!

ఇల్లంటే ఏ ఒక్కరిదో కాదు
తరతరాల సమూహాలది
చెట్టుమీద కట్టుకున్న ఆదివాసీ మంచె
మంచులో కరిగిపోని ఇగ్లూ
ఆఫ్ఘన్ ఎడారిలో ఇసుక గూడు
శ్రీలంక బౌద్ధ ఆరామం
ధారావిలో పట్టాలతో కట్టిన పరంజా
పందులూ పిల్లలు కలిసి ఉండే
మురికివాడలోని గుడిసె
చిమ్మ చీకటి ఊహాలో ఇనుప పుల్లతో
చిత్రకళని వెలిగించిన అజంతా గుహ
సనాతనానికి నాగరికత నేర్పిన
మన ఇల్లు కూలిపోయింది!

పీఠభూముల కింద అసలు చరిత్రలు
కప్పబడినాక



పునాదులు లేని మేడల మీద
రంగురంగుల వలస జెండాలు
ఎగురుతున్నాయి
రాతి శాసనాల మర్మాల మెలికల్లో
తెగిపడిన మూలవాసుల కంఠాల సంఖ్య
లెక్కలోకి రానే రాదు
తెలుపు రంగు ఈ దేశాన్ని పట్టి పీడిస్తుంది
వర్ణాల దండయాత్రలో విరిగిపడి
ఈమట్టిలో కల్సిపోయిన
ద్రావిడ కోటల్ని కలగంటున్నాను
కూలిపోయిన ఇంటి స్థానంలో
సరికొత్త దేశాన్ని కోరుకుంటున్నాను!

– అనిల్ డ్యాని,

## 2019 నుంచి షాది తోఫా అమలు చేయాలి



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు :షేక్ జానీ

వినుకొండ సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి):వైసిపి ప్రభుత్వం ప్రకటించిన షాదీ తోఫా ను 2019 నుంచి అమలు చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ డిమాండ్ చేశారు.పార్టీ కార్యాలయంలో ఈరోజు జరిగిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూవైసిపి ప్రభుత్వం దులహన్ పథకం పేరు మార్చి షాదీ తోఫా పేరుతో అక్టోబర్ నుంచి మైనార్టీలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది. సంతోషకరమైన విషయమే కానీ 2019 ఎన్నికల ప్రచారంలో అధికారంలో వచ్చిన వెంటనే గత తెలుగుదేశం ప్రభుత్వంలో 50,000 ఇచ్చిన దుల్హన్ పథకాన్ని మేము అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ దొంగ మాటలు నమ్మిన మైనార్టీ సోదరులు ఒక్క అవకాశం లో భాగంగా అధికారం కట్టబెట్టారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిమూడున్నర సంవత్సరం అవుతున్న తరుణంలో ఇప్పుడు అక్టోబర్ నుంచి లక్ష రూపాయలు ఇస్తామనటంతో పాటుగా కచ్చితంగా పదవ తరగతి పాసై ఉండా.నెలకు 10,000 కు మించి ఆదాయం ఉండకూడదు. నెలవారి విద్యుత్ 300 యూనిట్ల కంటే మించకూడదు.అంటూ అనేక నిబంధనలు పెట్టి లబ్ధిదారులను తగ్గించాలని మోసపూరితంగా మైనార్టీలను మోసం చేయడం ఇది చాలా బాధాకరమైన విషయం.ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా, అలాగే రంజాన్ తోఫా తీసేయడం, విదేశీ విద్య పథకం ఎత్తేయడం, ముస్లిం యువతకి స్కాలర్ షిప్ తీసివేయడం ఇలా అనేక రకాలుగా మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేసినటువంటి జగన్మోహన్ రెడ్డి వైసీపీ ప్రభుత్వం తరఫున మైనార్టీలకు క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ మైనార్టీ నాయకులు తరఫున డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మెడపి ఖలీల్, తెలుగు యువత ఫరూక్, మైనార్టీ నాయకులు షబ్బీర్ పాల్గొన్నారు.

## విష్ణు డెంటల్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి) :భీమవరం మండలం గొల్లవానితిప్ప గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన విష్ణు డెంటల్ ఆస్పత్రిని బుధవారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ గ్రామాల ప్రజల కోసం డెంటల్ ఆసుపత్రి సౌకర్యాన్ని ఏర్పాటు చేసినందుకు విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజును ఆయన అభినందించారు. తక్కువ ఖర్చుతో ఈ ఆసుపత్రిలో దంతాలకు సంబంధించిన వైద్యసౌకర్యాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు. ఆసుపత్రి ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ మాట్లాడుతూ విష్ణు డెంటల్ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే 32 ఆసుపత్రులను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటుచేయడం జరిగిందని గొల్లవానితిప్ప గ్రామంలో 33వ ఆస్పత్రిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజలు ఈ ఆసుపత్రిలో కల్పిస్తున్న వైద్య సౌకర్యాలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామరాజు, రాఘవరాజు, పార్టీ నాయకులు తిరుమాని ఏడుకొండలు, కామన నాగేశ్వరరావు, తోట భోగయ్య, సర్పంచులు చిల్లే వెంకటేష్, కోళ్ల బాలకృష్ణ, రామాని శివాజీవర్మ, నాగిడి నారాయణస్వామి, ఒడుగు ముత్యాలరావు, ఎంపీటీసీ బొమ్మిడి కొండరాజు, గుద్దటి రామారావు, బుద్ధాల రామకృష్ణ ,గుద్దటి సత్యనారాయణ, కొల్లి పెద్దిరాజు, గంటా శ్రీను, ఆంజనేయులు, సురేష్ తిరుమాని ధనుంజయ, కందిగట్ల ఎడ్వర్డ్, కొట్టి కుటుంబరావు, గుద్దటి రవి, జవ్వాది సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ డివిజన్ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా అంగులూరు డేట్ కళాశాల లెక్చరర్ డాక్టర్ పి వినయ్ కుమార్ నియమితులయ్యారు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14: బుధవారం బాధ్యతలు స్వీకరించిన డివైఈవో వినయ్ కుమార్ ను గుడివాడ ఎంఈఓ శ్రీనివాస్, డివిజన్ పరిధిలోని పలువురు విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.విద్యా వ్యవస్థలో వచ్చిన అనేక మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేలా కృషి చేస్తానని డివైఈఓ వినయ్ కుమార్ పేర్కొన్నారు. కరోనా కారణంగా వెనకబడిన చిన్నారులకు ప్రత్యేక బ్రిడ్జి కోర్సును ప్రవేశపెట్టి, వారి ఉన్నతికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# గుడివాడలో తాజా రాజకీయ పరిస్థితులను చంద్రబాబుకు వివరించిన శిష్టా లోహిత్






గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14: కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కోఆర్డినేటర్ శిష్టా లోహిత్ వివరించారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగే టీడీఎల్పీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తూ కొద్దిసేపు లిఫ్ట్ దగ్గర ఆగారు. అక్కడ శిష్టా లోహిత్ తో చంద్రబాబు పలు అంశాలపై సమీక్షించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న కార్యక్రమాల అమలు తీరును చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల ఆరోగ్యం, ఉపాధికి సంబంధించి న్యూట్రిఫుల్, ర్యాపిడో యాప్ లపై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నట్టు శిష్టా లోహిత్ వివరించారు. కార్యకర్తలు ఆరోగ్యంగా ఉంటేనే తెలుగుదేశం పార్టీ పటిష్టంగా ఉంటుందని, కార్యకర్తల సంక్షేమమే లక్ష్యమని, ఆ దిశగా మరింత కృషి జరగాలని చంద్రబాబు సూచించారు. న్యూట్రిఫుల్ యాప్ ద్వారా డయాబెటిస్, బరువు, థైరాయిడ్ వంటి సమస్యలకు ప్రముఖ వైద్యులచే సలహాలు, సూచనలను అందిస్తున్నామని చంద్రబాబుకు తెలిపారు. ర్యాపిడో యాప్ ను కూడా ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్యాడర్ వెల్ఫేర్ 2.0 కార్యక్రమం ద్వారా యువతను ప్రోత్సహిస్తున్నట్టు చంద్రబాబు తెలిపారు. కార్యకర్తల సంక్షేమానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగము య్యేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్టు శిష్టా లోహిత్ చెప్పారు. అనంతరం శిష్టా లోహిత్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి చంద్రబాబు, నారా లోకేష్ లు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న చంద్రబాబు, నారా లోకేష్ పర్యటనల్లోనూ కార్యకర్తల సంక్షేమంపై అవగాహన కల్పిస్తున్నానని చెప్పారు. కార్యకర్తల సంక్షేమం కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన పార్టీ దేశంలోనే తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యకర్తలంటే తెలుగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటే కార్యకర్తలని తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన కుప్పం పర్యటనలో వైసీపీ గూండాలు అరాచకాలకు పాల్పడినా చంద్రబాబు మాత్రం అక్కడి ప్రజలకు అండగా నిలిచారన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నారని శిష్టా లోహిత్ చెప్పారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చంటిబాబు




గోకవరం సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: గోకవరం మండలంలో బుధవారం జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపనలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు.తొలుత ఆయన మండలంలోని మల్లవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 65 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన పలు పనులకు,అదేవిధంగా పాఠశాలల్లో నూతనంగా నిర్మిస్తున్న తొమ్మిది తరగతి గదుల నిర్మాణానికి కోటి 65 లక్షల వ్యయంతో చేపట్టే పనులకు ఎమ్మెల్యే చంటిబాబు శంకుస్థాపన చేశారు.అదేవిధంగా మండలంలోని తంటికొండ గ్రామంలో కొండపై వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో దేవాలయంలో చేపట్టే అభివృద్ధి పనులకు కూడా ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడం జరిగింది.తరువాత తంటి కొండలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు కూడా చంటిబాబు శంకుస్థాపన చేశారు.అనంతరం గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో వైయస్సార్ కళ్యాణమస్తు కార్యక్రమం ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్ కు వైఎస్ఆర్సిపి నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాటి రాంబాబు,వైస్ ఎంపీపీలు గోకాడ చిట్టిబాబు,మడికి మైనర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈసిఐ బిఎల్వీ ఈ పత్రిక ప్రారంభించిన భారత ప్రధాన ఎన్నికల అధికారి



మచిలీపట్నం కలెక్టరేట్ :14 సెప్టెంబర్ ప్రజాపాలన :భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో బుధవారం న్యూఢిల్లీలో నిర్వహించిన సమావేశంలోభారత ప్రధాన ఎన్నికల కమీషనర్ శ్రీ రాజీవ్ కుమార్ మరియు భారత ఎన్నికల కమీషనర్శ్రీ అనూప్ చంద్రపాండే ఈసిఐ బిఎల్వో ఈ పత్రిక ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమాన్ని దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఈసిఐ యూట్యూబ్ లింక్ ద్వారా వీక్షించారు. జిల్లా కలెక్టర్ పి. రంజిత్బాషా కలెక్టరేట్ నుండి ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా దేశంలోవివిధ రాష్ట్రాల బిఎల్ఓలతో ప్రధాన ఎన్నికల కమీషనర్ ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో పీఎంపీలు లేని సమాజం ఊహించలేనిది




గోకవరం సెప్టెంబర్ 14 ప్రజాపాలన ప్రతినిధి: గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ లో పీఎంపీ ల పాత్ర కీలకమని,పీఎంపీ లు లేని సమాజాన్ని ఊహించలేమని రాజమండ్రి కి చెందిన సన్ స్టార్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ జమ్మ్ము కోదండరామ్,డాక్టర్ ఎన్ సుధాకర్,డాక్టర్ జి ప్రదీప్ లు అన్నారు.గోకవరం కేర్ హాస్పిటల్స్ ఆవరణలో బుధవారం ది పీఎంపీ అసోసియేషన్ గోకవరం ఏజన్సీ మండలాల ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పీ చిన్ని అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంనకు హాజరైన డాక్టర్ కోదండరామ్,డాక్టర్ సుధాకర్,డాక్టర్ జి ప్రదీప్ లు మాట్లాడుతూ నరాలకు సంబంధించిన, వెన్నుపూస కు సంబంధించిన రుగ్మతలను ఎలా గుర్తించాలి, ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలనే విషయాన్ని విపులంగా వివరించారు.అత్యవసర సమయాలలో పీఎంపీ లు అందించు ప్రాథమిక వైద్యం గురించి,ఏజన్సీ లో వచ్చే జ్వరాలు గురించి వివరించారు. పీఎంపీ జిల్లా కార్యదర్శి బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ పీఎంపీ నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ఉండండ ఎంతో మేలు చేస్తుందని అన్నారు. మండల కార్యదర్శి ఎమ్ నాగేశ్వరరావు,కోశాధికారి గున్నూరి లాజర్, ఉపాధ్యక్షులు వై పవన్,కె వెంకటేశ్వరరావు,ఎమ్ మల్లేష్, జి వెంకటేష్,పీఎమ్ దాస్,పీ లక్షణరావు,బీవీవీ సత్యనారాయణ,ఆసుపత్రి మార్కటింగ్ మేనేజర్ ప్రసాద్, కె సురేష్ కుమార్ లతో పాటు పీఎంపీ లు పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన పార్లమెంటు భవనానికి అంబేడ్కర్ పేరు సూచించడం హర్షణీయం

### పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు



పెనమలూరు, ప్రజాపాలన ప్రతినిధి : పివి రావు మాల మహానాడు కృష్ణ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు గోగులమూడి రాజు గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా నిర్మించిన భారత పార్లమెంటు భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గారి పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఏకగ్రీవ తీర్మానం చేయడం అభినందనీయమని, అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పివి రావు మాల మహానాడు పక్షాన కృతజ్ఞత అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

## వైసీపీ ప్రజాప్రతినిధులు విలువలు కోల్పోయి, అనైతిక భాష మాట్లాడుతున్నారు



ముదినేపల్లి, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 14: రాజకీయ దాడుల కోసం వేచించే సమయాన్ని ప్రజా ప్రతినిధులు ప్రజల బాగోగుల కోసం వినియోగించాలని జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ హితవు పలికారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి లో ఆయన పర్యటించారు.ముదినేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ కార్యకర్త దాకరపు కొండలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, కొండలు కుటుంబ సభ్యులను నాదెండ్ల మనోహర్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కొండలు కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ తరఫున మనోహర్ ఐదు లక్షల ఆర్థిక సహాయ చెక్కును అందజేశారు. అనంతరం పెదపాలపర్రు గ్రామంలోని స్టెర్లింగ్ కంపెనీకి చేరుకున్న ఆయనకు జనసేన పార్టీ నాయకులు పాలంకి సారథి, పాలంకి మోహన్ బాబు ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో మూడు లక్షల పైచిలుకు ఉన్న జనసేన కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తున్న పవన్ కళ్యాణ్ కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నాదెండ్ల మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ మాఫియాపై విజిలెన్స్ అధికారులు ఉక్కుపాదం



వినుకొండ సెప్టెంబర్ 14 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని పెదకంచర్ల, గోనుగుంట్లవారిపాలేం, నరగాయపాలెం, బ్రహ్మణపల్లి గ్రామాల్లోని రేషన్ షాపుల్లో విజిలెన్స్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు, పెదకంచర్ల, గోనుగుంట్లవారిపాలేం లో రికార్డ్ ప్రకారం నిల్వలు సరిపోగా అనంతరం మండలంలోని నరగాయపాలెం, బ్రహ్మణపల్లి లో రెండు రేషన్ షాపుల్లో, ఒక యమ్ డి యు ఆపరేటర్ వద్ద తనిఖీలు నిర్వహించిగా వారి ముగ్గురు వద్ద నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఉన్న సుమారు 187 బస్తాలు రేషన్ బియ్యం ను స్వాధీనం చేసుకుని వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపిన విజిలెన్స్ అధికారులు. గత వారం రోజుల్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 1500 బస్తాలు సీజ్ చేసిన విజిలెన్స్ %డ% ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు.

# అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

మచిలీపట్నం క్రైం :14 సెప్టెంబర్ ప్రజాపాలన :అంతర్ రాష్ట్రాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుని అదుపులోనికి తీసుకున్న చల్లపల్లి పోలీసులునేరస్తుని వద్ద నుండి దొంగిలించిన సొత్తు స్వాధీనం చేసుకున్న పోలీసులు మచిలీపట్నం బుధవారం రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్లను గురిగా చేసుకుని, రెండు తెలుగు రాష్ట్రాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుని జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు చల్లపల్లి పోలీసులు సిసిఎస్ పోలీసులు కలిసి విస్తృత గాలింపు చర్యలు చేపట్టి నిందితుని అదుపులోనికి తీసుకోగా, ఈ కేసుకు సంబంధించిన పూర్వపరాలు జిల్లా ఎస్పీ జాషువా విలేకరుల సమావేశంలో వివరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్లాం నగర్ నందు తాళం వేసి ఉన్న పులిగడ్డ వెంకటేశ్వరరావు ఇంటి తాళం పగలగొట్టి వారి ఇంటిలో గల 15





కాసుల బంగారపు వస్తువులు ఒక కేజీ వెండి కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తి దొంగలించినట్లుగా గుర్తించి, చల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు గూర్చి ఎస్పీకి వివరించగా ఎస్పీ ఈ కేసును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అవనిగడ్డ డి.ఎస్.పి మహబూబ్ బాషా సిసిఎస్ డిఎస్పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో చల్లపల్లి సిఐబి రవికుమార్ గారు ఎస్సై డి సందీప్ మోపిదేవి అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏడిఎల్ జనార్ధన్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సిసిఎస్ ఎస్ఐ జి వెంకటేశ్వరరావు వారి సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా దర్యాప్తు కొనసాగిస్తూ సంఘటన ప్రాంతంలో సేకరించిన ఆధారాల సాయంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ, దర్యాప్తు కొనసాగించారు. ముద్దాయి తిరువీదుల సురేంద్ర తండ్రి సూర్య వెంటేశ్వరరావు చిత్తపూర్ గ్రామం, చాట్రాయి మండలంఅని చల్లపల్లి ఇన్స్పెక్టర్ బి. బి. రవి కుమార్ కి ఎన్ఐ సందీప్ కి రాబడిన ఖచ్చితమైన సమాచారం పై వారి సిబ్బంది సిసిఎస్ సిబ్బంది తో చల్లపల్లి మండలం కొత్తమాజేరు గ్రామం పరిదిలో, హైవే పై ఉన్న చెక్ పోస్ట్ వద్ద వాహనములు తనికి చేయుచుండగా, అంతర్ రాష్ట్రా నేరస్తుడు అయిన తిరువీధుల సురేంద్ర సూర్య అను అతనిని అరెస్టు చేసి అతని వద్ద నుండి పై కేసులో ఉన్న చోరి సొత్తు మొత్తం స్వాదీనం చేసుకుని విచారించగా, అతను తెలంగాణ స్టేట్ ఖమ్మం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ లో చిత్తూరు జిల్లా ఏలూరు జిల్లా లలో సుమారు 47 కేసులు ఇప్పటి వరకు ఉన్నట్లు తెలిపారు గత మూడు నెలల క్రితం ఖమ్మం జైల్ నుండి బయటకు వచ్చి ఖమ్మం లో ఒక దొంగ తనం, ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెం లో ఒక దొంగతనం, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు లో ఒక దొంగతనం, రాజానగరం లో రెండు దొంగతనాలు, కృష్ణ జిల్లా గుడివాడ లో ఒక దొంగతనం, చల్లపల్లి లో ఒక దొంగతనం మొత్తం ఏడు దొంగతనలు చేసినట్లు అంగీకరించినాడు. అతని వద్ద నుండి ఏడు దొంగతనాల గురించి మొత్తం షుమారు 342 గ్రాముల బంగారం, షుమారు 47.75 కాసులు, 20,000/- నగదు, ఒక మోటార్ సైకల్ స్వదీన పర్చుకున్నటు పోలీసులు తెలిపారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన అదికారులను, సిబ్బందిని కృష్ణ జిల్లా యస్ పి. జాషువా, అబినందనలు తెలియజేసినారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ వెంకట రామాంజనేయులు , స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పి అస్మా ఫర్హీన్ , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి భరత్ మాతాజీ , అవనిగడ్డ డిఎస్పి మహబూబ్ బాషా , సిసిఎస్ డిఎస్పి మురళీకృష్ణ , ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ , రామకృష్ణ , రవికుమార్ , వెంకటేశ్వరరావు , ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## భిన్నత్వంలో ఏకత్వం చాటుతూ, వినూత్న రీతిలో హిందీ భాషా దినోత్సవ వేడుకలు



చీరాల, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ లో, హిందీ భాషా దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు బి.సాల్మన్ రాజు, హిందీ ఉపాధ్యాయినిలు కె.సుశీల, సిహెచ్.మాధవి లు పర్యవేక్షణ లో, జాతీయ భాష హిందీ ప్రాధాన్యత ను తెలియజేసేలా,భారతదేశంలోని విభిన్న ప్రాంతాల వేషధారణ లో, చిన్నారులు భిన్నత్వంలో ఏకత్వం చూపుతూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా, నిర్వ హించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

## పర్యావరణ పరిరక్షణకై మొక్కలు పెంపకం అత్యవసరం: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్ ఐ.బాబూరావు



వేటపాలెం, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : పర్యావరణ పరిరక్షణకై, మొక్కల పెంపకం ఎంతో అత్యవసరమని, ప్రతి ఒక్కరూ కనీసం ఇంటి కి ఒక మొక్కనన్నా నాటి, శ్రద్ధతో పెంచాలని, అంబేద్కర్ ఐడియాలజీ ఫోరమ్ చైర్మన్, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్ ఐ. బాబూ రావు పిలుపునిచ్చారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, పర్యారణ పరి రక్షణ నిమిత్తం, వేటపాలెం మండలం, రామాపురం సున్నపు వారి పాలెం గ్రామంలోని, మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో, 50మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.చిన్నారులకు బిస్కెట్స్ ప్యాకెట్స్ అందజేశారు.కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు డాక్టర్.ఇస్తర్ల బాబూరావు, కార్యదర్శి చందలూరి బాలవెంకటేశ్వరరావు, చీరా ల కృష్ణమూర్తి, హెడ్మాస్టర్ నారాయణమ్మ, టీచర్ రామాంజమ్మ, గ్రామ పెద్ద పోలయ్య, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి శ్రద్ధ చూపాలి: ఎమ్మెల్యే కరణం. బలరామ్



చీరాల, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి శ్రద్ధ చూపాలని, నూతనంగా పర్చూరు ఉప విద్యాశాఖాధికారి గా బాధ్యతలు చేపట్టిన కిరణ్‌కుమార్‌కు, ఎమ్మెల్యే కరణం.బలరామ్ సూచించారు. చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ని, పర్చూరు ఉపవిద్యాశాఖాధికారిగా భాధ్యతలు స్వీకరించిన, కిరణ్‌కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్, పేదవారి పిల్లలకు సైతం, కార్పొరేట్ స్థాయి విద్య ను అందించేందుకు విశేషకృషి చేస్తుండటం ప్రశంసనీ యమన్నారు.వీరితో పాటు,చీరాల పరిధిలోని, ఆయా పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు ఆర్.వి.రమణ, కె.వీరాంజనేయులు, బి.వెంకట్రావు, సాల్మన్ రాజు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## ఊర కాల్వ పై వంతెన నిర్మాణానికి 13 కోట్ల రూపాయలు

గోకవరం సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: గోకవరంలో గల హైవే రహదారిపై ఫారెస్ట్ తానా సెంటర్ నుండి ఊర కాలువ మీదుగా కృష్ణనిపాలెం రోడ్డు వరకు నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 13 కోట్ల రూపాయలు మంజూరైనట్లు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు తెలిపారు.బుధవారం గోకవరంలో మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ గోకవరం మండలంలో అధ్వాన స్థితికి చేరిన రహదారుల మరమ్మతులకు త్వరలో నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని తంటికొండ రహదారికి నిధులు అంజూరయ్యాయని అన్నారు. అదే విధంగా మండలంలోని మిగిలిన రహదారుల మరమ్మతులకు త్వరలో నిధులు మంజూరు అవుతాయి అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిందని దీనివల్ల మల్లవరం, కామరాజుపేట గ్రామంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఓటర్ నమోదు ఆధార్ తో లింక్ చేయడానికి త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాభివృద్ధి కుంటిపడుతుందని అచ్యుతాపురం గ్రామ సర్పంచ్ బత్తుల రామకృష్ణ, గంగంపాలెం గ్రామ సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడుతూ తమ గ్రామాల్లో కరెంటు లైన్ మెన్ల కొరత ఎక్కువగా ఉన్నదని అదే విధంగా గ్రామాల్లో నూతన కరెంటు స్తంభాలు వెయ్యాలని గ్రామాల్లో మంచినీటి సరఫరా సక్రమంగా జరగడానికి నూతన ట్యాంకులను నిర్మించాలని, గ్రామాల్లో ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,హ్యాండ్ బోర్లు మంజూరు చేయాలని, గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని వారు స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటి బాబు విన్నవించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి శ్రీ రంగ రమేష్, మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ పాటి రాంబాబు, వైఎస్ఆర్సిపి నాయకులు జనపరెడ్డి సుబ్బారావు, వరసాల ప్రసాద్,కర్రీ సూరరెడ్డి,తోలేటి రాంప్రసాద్,ఎంపీడీవో వి ఎస్ ఎస్ ఎన్ మూర్తి, డిప్యూటీ తాసిల్దార్ దివ్యభారతి,కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వరరావు, మండల ఇంజనీరింగ్ అధికారి సిహెచ్ అబ్బాయి దొర,మండల విద్యాశాఖ అధికారిణి బి గౌరమ్మ,ఎన్ ఆర్ జి ఎస్ ఏపిఎం అప్పలరాజు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బలరామ్



చీరాల, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : చీరాల పురపాలక సంఘ పరిధిలోని, పలు అభివృద్ధి కార్యక్రమాలపై, చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణంబలరామకృష్ణమూర్తి తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలలో భాగంగా, చీరాలనందు గార్బేజ్ ట్రాన్ఫ్సర్‌స్టేషన్, ఆర్.డి.ఓ.ఆఫీస్, మసీద్‌సెంటర్ నందు, జంక్షన్ అభివృద్ధిపనులు, ట్రాన్స్‌ఫార్మర్ షిఫ్టింగ్ పనులు తనిఖి చేశారు.జగనన్న హరితనగరాలు కార్యక్రమం, అవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా, పట్టణ సుందరీకరణపై, ఎల్‌బిఎస్ నగర్ రోడ్,ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్‌పార్కు, ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన, పోలీస్ క్వార్టర్స్ వద్ద నిర్మిస్తున్న సిసి రోడ్డును, పట్టణ శానిటేషన్ పరిస్థితిని పరిశీలించారు. పట్టణ పరిశుభ్రతకు, సుందరీకరణ కొరకు, అవసరమైన చర్యలు తీసుకోవాలని,మున్సిపల్‌సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే వెంట,చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్‌లు జైసన్‌బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, వార్డుకౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు మరియు కమిషనర్ మల్లేశ్వరరావు, డి.ఇ. యేసయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనతోనే మళ్లీ స్వర్ణ యుగం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సలగల రాజశేఖర్



పర్చూరు, సెప్టెంబర్ 14, ప్రజాపాలన : రాష్ట్రంలో రౌడీ అరాచక పాలనపై ప్రజలు దండయాత్రకు సిద్ధం కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ బాబు పిలుపు నిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి పిలుపువేరకు, కారంచేడు మండలం కొడవలివారిపాలెం,కేశవరప్పాడు,స్వర్ణపాలెంలలో బాదుడేబాదుడు నిర్వహించారు.ముఖ్యఅతిథి గా సలగలరాజశేఖర్ హాజరై ప్రసంగించారు.రాష్ట్రం లో మళ్లీ స్వర్ణయుగం రావాలంటే తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబుపాలనతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజలు వైసిపి పాలనపై విసిగుచెందారని, ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ప్రతి తెలుగుదేశంపార్టీ కార్యకర్త వీరసైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగన్ తన ఖజానాను నింపుకోవడానికి అక్రమమద్యంతోప్రజలప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు సంతోషంగాలేరని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నివర్గాల ప్రజలపై చార్జీల పన్నులువేస్తూ నడ్డి విడుస్తున్నారని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్లో అభివృద్ధి పట్టాలెక్కాలంటే సమర్థుడు చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ప్రభుత్వవైఫల్యాలను ఇంటింటికి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.తొలుత ఎన్టీఆర్,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కారంచేడు మండలఅధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీహరి, నాయకులు కేశవర పాడు పూర్ణచంద్రరావు,స్వర్ణపాలెంకొడాలివాసు, కొడవలివారిపాలెం కొడాలికమలాకర్‌రావు, బుచ్చయ్యచౌదరి, కొనరాజు సురేంద్ర, అమరనేని. సుబ్బారావు,స్వామియేలు,తెలుగుమహిళకార్యదర్శి గోరంట్లరమాదేవి, తెలుగుయువతనాయకులు దేవతోటి.నాగరాజు,కట్టారాజు, కారంచేడు మండలఎస్సీసెల్అధ్యక్షుడు నూకతోటిఆదయ్య,ఐటిడిపి కోఆర్డినేటర్ వెంకటేష్,తెలుగురైతునాయకులు తమ్ములూరి.శివతదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి సొసైటీ బ్యాంకులో నకిలీ పాస్ పుస్తకాల కలకలం





కారంపూడి... సెప్టెంబర్14 ...ప్రజాపాలన... ప్రతినిధి... మండలం చింతపల్లి గ్రామానికి చెందిన వసంత శివరామయ్య అనే రైతు పొలాన్ని నకిలీ పాసు పుస్తకాలు తయారుచేసి అదే రైతు పేరు గల ఆధార్ కార్డు ఫోటోలను మార్చి కారంపూడి సొసైటీ బ్యాంకుకు లోను కావాలని నకిలీదారులు రావడంతో అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది విచారించి గ్రామానికి చెందిన పొలం దారుడు వసంత శివరామయ్యను పిలిపించడంతో విషయం బట్టబయలైంది నకిలీదారులు వినుకొండకు చెందినట్లుగా చెబుతున్నారు గతంలో వినుకొండ కేంద్రంగా నకిలీ పాస్ పుస్తకాలు తయారుచేసి అనేక బ్యాంకు లలో లోన్లు తీసుకున్న ఘటనలు అనేకం ఉన్నాయి ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పొట్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఫోటోతో శివరామయ్య పేరుమీద నకిలీ పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు ఫోటోను సైతం మార్చి బ్యాంకు లోన్లు కోసం తెగబడుతున్నారు చింతపల్లి కి చెందిన వసంత శివరామయ్య తన పొలం నకిలీ పాస్ పుస్తకాలు తయారు చేయించి లోన్ తీసుకోవడానికి వచ్చారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బ్యాంకు సిబ్బంది తెలిపార

## బాపట్లలో ప్లాస్టిక్ కవర్లో వాడుతున్న షాపులపై తనిఖీ



బాపట్ల జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: సెప్టెంబర్.14. గడియార స్తంభం వద్ద ఉన్న లక్ష్మి వెంకటేశ్వర ఫ్యాన్సీ షాప్ లో మున్సిపల్ సిబ్బంది శానిటేషన్ ఇన్స్పెక్టర్ కొండయ్య ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. భారీగా పట్టు బడ్డ ఫ్లాస్టిక్ వస్తువులు%ా%. వీటి విలువ సుమారు 2 లక్షలు వరకు ఉండవచ్చు

## గంగంపాలెంలో సాగులో ఉన్న భూమికి పట్టాలు ఇవ్వాలని రైతు కూలీ సంఘం ధర్నా




గోకవరం సెప్టెంబర్ 14 ప్రజా పాలన ప్రతినిధి: గోకవరం మండలంలోని గ్రామాల్లో గంగంపాలెం గ్రామంలో ఉన్న పేదల సాగులో ఉన్న సీలింగ్ భూమిని కబ్జా చేసిన రెవెన్యూ అధికారులను తక్షణమే అరెస్టు చేయాలని, నేటి వరకు సాగులో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలని,అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని, పేదలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ బుధవారం అఖిల భారత రైతు కూలీ సంఘం మరియు సీలింగుదారులు కలిసి గోకవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేసి అక్కడ జరుగుతున్న సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు గంగంపాలెం గ్రామంలో సీలింగ్ భూములు సాగు చేసుకుంటున్నా పేదలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ దివ్యభారతికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డిప్యూటీ తాసిల్దార్ దివ్యభారతి ధర్నా చేస్తున్న ఆందోళనకారుల వద్దకు వెళ్లి మీ సమస్యను 15 రోజుల్లో పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకుల సంఘం జిల్లా కార్యదర్శి పల్లా వెంకట నాయుడు,పార్టీ నాయకులు రామారావు దొర,సొంగ సూర్యనారాయణ, రామలింగేశ్వర రావు, నాగన్న,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా ఫోటో ,వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు





తూర్పుగోదావరి జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ప్రమాణ జరిగింది జిల్లా అధ్యక్షుడిగా గెల్లారాజు,ఉపాధ్యక్షులుగా వారాహి శీను, సహాయకార్యదర్శిగా బోలిపో నాగబాబు ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా పోకల రవి ,అల్లం శ్రీనివాస్, అయినాల వీరబాబు, ప్రమాణ స్వీకారము చేశారు. జిల్లా నూతన అధ్యక్షులు రాజబాబు మాట్లాడుతూ మనం ఈ స్థాయి లో ఉన్నాము అంటే మన అందరి ఆరాధ్యదైవం అయినటువంటి ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ దాగురే ని స్మరించుకోవాలి అని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, రాష్ట్ర ఫోటో గ్రాఫర్స్ అందరూ కలసి మెలిసి ఉండాలి అని ఆయన తెలిపారు, ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు,శివరామ కలర్ ల్యాబ్ అదినేతలు, కొవ్వూరు అధ్యక్షులు,జిల్లా నలుమూలల నుండి ఫోటో గ్రాఫర్స్ భారీఎత్తున తరలివచ్చారు.

## బిజెపి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



సత్తెనపల్లి, ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో, తాడువాయి రాములు భవన్ వద్ద దాత యొక్క దాతృత్వంతో వారి చేతులమీదుగా భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య ప్రముఖులు దొగిపర్తి నరసింహరావు ఆర్దిక సహాయంతో మహాలయ పక్షం సందర్భంగా వీరి తల్లిదండ్రుల యొక్క ఆత్మశాంతి చేకూరలి అని భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు దాతకు మరియు వీరి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో బీజేపీ నాయకులు కట్టా శంకరరావు, గడ్డం శివ శంకరరావు, షేక్ బాజీ మున్నీ, ఛందోలు వెంకట మల్లికార్జునరావు, పులిపాటి వెంకటేశ్వర్లు, మందపాటి శ్రీనివాసరావు, ఎద్దులదొడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ మౌలా నగర్‌లో పందుల సంచారం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ నగరంలో మౌలా నగర్ నందు పందుల స్వైర విహారం జరుగుతుంది . ఇక్కడ స్థానికులు మీద కూడా తిరగబడుతున్నాయి. ఈ పందులు ఉన్న స్థానికంగా ఉన్న మహిళలు పిల్లలు పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున మున్సిపల్ అధికారులు దీని మీద చర్య తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. స్థానిక పెద్దలు మహిళలు మున్సిపల్ అధికారులు స్పందించి కఠిన చర్య తీసుకోవాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర విజయవంతం కావాలని కోరుతూ దర్గాలో ప్రార్థనలు



గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి: కాబోయే భారతదేశ ప్రధానమంత్రి వర్యులు భావితరాల ఆశజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టినటువంటి భారత్ జోడొా పాదయాత్ర విజయవంతం కావాలని, రాహుల్ గాంధీకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలుగకుడదని ,శక్తి,యుక్తి కలగాలని హజ్రత్ కాలెషా మస్తాన్ వలీ బాబా ఆశీస్సులు ఉండాలని ఈ రోజు కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ వారి మిత్ర బృందం కాలేషా మస్తాన్ వలీ బాబా దర్గా దర్శనం చేసుకుని ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు సయ్యద్ జాని గోల్డ్,నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ సుబాని, జిల్లా కార్యదర్శి షేక్ అహ్మద్ బాషా, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గాలిబ్,నగర కార్యదర్శి బిజెనెపల్లి రాము,వార్డు ప్రెసిడెంట్ మల్లవరపు చిన్న, ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇచ్చిన హామీలపై శాసనసభలో చర్చ జరగాలి: ముస్లిం జేఏసీ అధ్యక్షుడు కలీం

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ముస్లిం ప్రజలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రేపటినుండి జరగనున్న శాసనసభ సమావేశాల్లో చర్చించి వెంటనే అమలుకు కృషి చేయాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ మరియు ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఎండి కలీం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని కోరారు. బుధవారం ఉదయం స్థానిక(ఎల్బీ మార్కెట్) మాయాబజార్ లోని ఎం యు ఎఫ్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనారిటీ సబ్ ప్లాన్ (ఉప ప్రణాళిక )కాంపోనెంట్ యాక్ట్ గత శాసనసభ సమావేశాల్లో ఆమోదం పొంది యాక్ట్ నెంబర్6 /20 22 గా రాజపత్రం ఏప్రిల్22 న ముద్రించి గజిట్ అయిన మైనారిటీ కాంపోనెంట్ యాక్ట్ అమలుకు నోచుకోలేదని అదేవిధంగా యాక్ట్8/2022 గా రాజ పత్రం ముద్రించి గజిటైన రాష్ట్ర రెండో అధికార భాష ఉర్దూ కూడ అమలుకు నోచుకున్న దాఖలాలు లేవని,మరి ఎప్పుడు నుండి అమలు పరుస్తారో! శాసనసభ వేదిక నుండి తెలపాలని, ఇచ్చిన హామీలలోమిగిలి ఉన్న వక్ఫ్ భూములు రీసర్వే మరియు డిజిటలైజ్ చేయుట సదరు భూములను ముస్లిం వర్గాల అభివృద్ధికి ఉపయోగపడేలా చర్చించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, ప్రమాదవశాత్తు ముస్లిం వర్గానికి చెందిన వారు మరణిస్తే వారి కుటుంబానికి భీమా ద్వారా 5 లక్షల రూపాయలు అందేలా కృషి చేయుట తోపాటు ఇతర ముస్లిం సంక్షేమ పథకాల అమలు కొరకు ప్రస్తుతం అమలు అవుతున్న పథకాల తీరుపై శాసనసభలో సుదీర్ఘ చర్చ జరిపి మైనార్టీ వర్గాల ఆర్థిక, రాజకీయ,సామాజిక అంశాలపై చర్చ జరపాలని ఆయన ప్రభుత్వాధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిను కోరారు.

# పది లక్షల రూపాయలతో దోబీ ఖానాను ప్రారంభించిన కలెక్టర్ ఢిల్లీ రావు, దేవినేని అవినాష్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిదే అని తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు. బుధవారం పున్నమితోట ధోభీ ఖాన వద్ద 10లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా నిర్మించిన షేడ్ లను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు తో కలిసి అవినాష్ రంభించారు. తదనంతర ఇటీవల ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ని కలిసి %బా,నా%. కన్వెన్షన్ దగ్గర మంజూరు అయిన షాది ఖాన త్వరగతిన నిర్మాణం చేపట్టమని మరియు ఫకీరుగూడెం ఇండ్ల పట్టాలు ఇప్పించమని కోరగా ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని క్షేత్రస్థాయిలో పరిశీలించి వీలైనంత త్వరగా ఆ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల ప్రచార సమయంలో ఇక్కడ పని చేసే రజక సోదరులు వారికి సౌకర్యం గా ఉండేలా షేడ్స్ కావాలని కోరగా నాడు ఇచ్చిన మాట ప్రకారం జులైలో శంకుస్థాపన చేసి కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పూర్తి చేసి నేడు వారికి అందుబాటులో కి తీసుకురావడం జరిగిందని అన్నారు. మాది చేతల ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు అనడానికి ఇదే నిదర్శనం అని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వములో అయితే శంకుస్థాపన లు చేసి వదిలేసేవారని మరలా వాటి గురుంచి పట్టించుకొనే వారు కాదని విమర్శించారు. అదేవిధంగానియోజకవర్గంలో శంకుస్థాపన చేసిన ప్రతి పనిని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,19వ డివిజన్ కార్పొరేటర్ రహేన నాహిద్,కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీమ్,రజక సంఘం సభ్యులుశ్రీనివాసరావు,నాగరాజు, ఏడుకొండలు ,నాగు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి మెరుగైన సేవలందించాలి: తహాశీల్దార్ ప్రమీల



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చిరెడ్డి పాళెం మండలం నాగమాంబపురం సచివాలయాన్ని స్థానిక తహాశీల్దార్ ప్రమీల ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి మెరుగైన సేవలందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఎంత మంది జనాభా ఉన్నారని, అందులో మహిళలు పురుషులు ఎంతమంది వంటి వివరాలు సచివాలయాల పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయి, ఎంతమందికి పెన్షన్లు వస్తున్నాయి వంటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టిక, సంక్షేమ పథకాల క్యాలెండర్, స్పందన అర్జీల రిజిస్టర్, మూమెంట్ రిజిస్టర్, ప్రభుత్వ పథకాల పోస్టర్లు తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితాను సచివాలయం బయట ప్రదర్శించాలన్నారు. రీసర్వేపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా భూమి హక్కుదారులకు సర్వహక్కులు అందేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. భూముల సర్వే కోసం స్పందనలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, వాటిలో అందులో ఎలాంటి తాత్సారం జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు.

## పరిసరాల శుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం

**ప్రతి సచివాలయ పరిదిలో ఖచ్చితంగా డ్రై డే పాటించాలి**



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చి నగర పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా పూర్తి న్థాయి నియంత్రణ దిశగా నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది స్థానిక కౌన్సిలర్ లను సమన్వయంతో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు, వైద్య శిబిరాలు, వ్యాక్సినేషన్, పారిశుద్ధ అంశాలపై సచివాలయ సిబ్బందికి సూచనలు సలహాలు తెలియజేశారు. నగరంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాల కేసులు నమోదు అయ్యే ప్రాంతాలను గుర్తించి నియంత్రణ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యక్తిగత పరిశు భతతో పాటు పరిసరాల శుభ్రత ఖచ్చితంగా పాటిస్తే వ్యాధుల వ్యాప్తిని నియంత్రించవచ్చని ప్రజలకు తెలియజేసారు. దోమల నివారణకు యాంటీ లార్వా గుర్తించి స్పే చేయాలని, ఫాగింగ్ చేపట్టాలని పారిశుధ్య కార్మికులకు తెలియజేశారు. పారిశుధ్య చర్యలపై నిరంతరం పర్యవేక్షించాలని సూపర్వైజర్ కు తెలిపారు. నగరంలో పారిశుధ్య నిర్వహణలో సిబ్బంది ప్రత్యేక శద్ధ చూపాలని, రహదారులు, మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉందే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రత్యేక పారిశుధ్య డైవ్ కార్యక్రమం చేపట్టి ప్రజలను భాగస్వామ్యులను చేయడమే కాకుండా కార్యక్రమ ఆవశ్యకతను వివరించాలని అన్నారు. ప్రతి సచివాలయ పరిదిలో డ్రై డే పాటించే విధంగా కార్యచరణ రూపొందించాలని, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు.

## నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం దేవినేని నెహ్రు కుటుంబం: వెంకట సత్యనారాయణ



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ విలేకరు సమావేశంలో మాట్లాడుతూ. టీడీపీ నేతలు కి ఎన్నికల్లో ప్రజలే సరైన గుణపాఠం చెప్పారు,అయిన వారికి బుద్ది రాలేదు. తూర్పు నియోజకవర్గంలో ఏ సమయంలో అయిన అవినాష్ ని గెలిపించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. నియోజకవర్గంలో ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబం లాగా భావించి అవినాష్ అండగా నిలబడుతున్నారు. గద్దె రామ్మోహన్ చేసే వ్యాఖ్యలు సిగ్గుచేటు. నియోజకవర్గంలో గద్దె పేరును ప్రజలు ఎప్పుడో మర్చిపోయారు. అది జీర్ణించుకోలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. టీడీపీ హయాంలో గద్దె రామ్మోహన్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిందేమీ లేదు. గద్దె రామ్మోహన్ కి దమ్ము,ధైర్యం ఉంటే రాజీనామా చేయాలి,మిము కూడా చేస్తాం అప్పుడు ఎన్నికల్లో తేల్చుకుందాం. టిడ్కో ఇళ్ల పేరుతో పేద ప్రజల ని మోసం చేశారు. దేవినేని ఉమ అవాకులు,చవాకులు పేలితే ఊరుకునేది లేదు,మా స్టయిల్ లో ఆయనకు బుద్ది చెబుతాం. డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ మాట్లాడుతూ టిడిపి నేతలు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారు జాగ్రత్త..దేవినేని ఉమ వైసీపీ నేతలు గురించి దిగజారి మాట్లాడటం సరికాదు. 2004 నెహ్రూ మీద గద్దె రామ్మోహన్ ఓడిపోయాడు ఆ విషయం గుర్తుంచుకోవాలి....2024 లో మళ్లీ నెహ్రూ తనయుడు అవినాశ్ బంపర్ మెజారిటీ తో గెలవటం ఖాయం. టిడిపి నేతలకు ఇప్పటికే వెన్ను లో వణుకు పట్టుకుందిటిడిపి నేతలు భయంతోనోటికొచ్చినట్లు, మాట్లాడుతున్నరు . అవినాష్ నిత్యం ప్రజల్లో ఉంటున్నారు,ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నారు. 2024లో ప్రజలు అవినాష్ కు పట్టం కట్టటానికి సిద్ధంగా ఉన్నారు. గద్దె రామ్మోహన్ గత కార్పొరేషన్ ఎన్నికల్లో 15వ డివిజన్ అభ్యర్థి ని కూడా పెట్టుకోలేని స్థితిలో ఉన్నారు. గదే రామ్మోహన్ షో రాజకీయాలు చేస్తున్నాడు. అవినాష్ కి గద్దె రామ్మోహన్ కి నక్క కి నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. అవినాష్ గురించి ఎవరూ నోరుజారి మాట్లాడిన సహించేది లేదు.

## పేదలకు అన్నదానం చేసి వినూత్న రీతిలో నిరసన తెలియజేసిన పోలంరెడ్డి




కోవూరు ప్రజాపాలన ప్రతినిధి: : కోవూరు పట్టణంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఒక రోజు అన్నా కాంటీన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు అన్నం పెట్టే అన్నా కాంటీన్ ని పూర్తిగా రద్దు చేసి ఆయన పైశాచికత్వాన్నీ నిరూపించుకున్నారు. అదే తమిళనాడు లో స్టాలిన్ ముఖ్యమంత్రి అయ్యాక అమ్మా కాంటీన్ ని కొనసాగించి వారి ఔదార్యం నిరూపించుకున్నారు అని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు చూసి మంగళగిరి,కుప్పం ఇంకా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నా కాంటీన్ నిర్వహించడానికి ముందుకు వచ్చి నిర్వహిస్తే వాటిమీద దాడులు చేసి కేసులు పెట్టి రక్త పాతం సృష్టించారు అని తెలుపుతూ మేము మాత్రం పేదలకు అన్నం పెట్టడంలో వెనకడుగు వేయమని తెలిపారు. రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వం కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ప్రభుత్వం రాగానే అన్నా కాంటీన్ తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు

## కార్డుదారులకు ఏలాంటి సమస్యలు లేకుండా సకాలంలో సరకులు అందేలా చర్యలు తీసుకోవాలి



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చిరెడ్డి పాళెం నగరంలో జాతీయ ఆహార భద్రత చట్టం - 2013 అమలు జరుగుతున్న తీరుపై కేంద్ర బృందం డా ఉపేంద్ర కె.సింగ్ ,రతన్ లాల్ యోగి నేతృత్వంలో అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ రవి సి.ఎస్.డిటి మురళి,అలీ ఓ బృందంగా ఏర్పడి రేషన్ షాపులను సందర్శించారు. ఈ సందర్భంగా గిరిజా హల్ వద్దు గల రెషన్ షాపు -3 కి వెళ్లి కార్డుదారులతో మాట్లాడారు. సరకుల పంపిణీ మొదలు, నాణ్యత ప్రమాణాల వరకు పలు అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్డుదారులకు ఇబ్బంది రానివ్వొద్దురేషన్ కార్డుదారులకు ఇబ్బంది లేకుండా సకాలంలో అన్ని నిత్యావసర సరకులను అందచేయాలని కేంద్ర బృందం జిల్లా అధికారులను ఆదేశించింది. ఈ సందర్భంగా కేంద్ర బృందం సభ్యులు మాట్లాడుతూ బుచ్చి మండలంలో పలు రేషన్ షాపులను తనిఖీ చేశామని, కార్డుదారులకు ఏలాంటి సమస్యలు లేకుండా సకాలంలో సరకులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక మండల సి.ఎస్.డిటి మురళి , తహాశీల్దార్ ప్రమీల మాట్లాడుతూ బుచ్చి మండలంలో 37 రేషన్ షాపుల ద్వారా అర్హులైన ప్రతి కార్డుదారునికి సరుకులను సక్రమంగా పంపిణీ చేయిస్తున్నామని చెప్పారు.

# ఫైనల్ గా క్రేజీ అప్ డేట్ ఇచ్చిన గుణశేఖర్!





స్టార్ డైరెక్టర్ గుణశేఖర్ చారిత్రక నేపథ్యంలో 'రుద్రమదేవి' వంటి భారీ మూవీని తెరకెక్కించిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత కొంత విరామం తీసుకున్న ఆయన మహాభారతంలోని ఆదిపర్వంలో అత్యంత కీలకంగా నిలిచిన శాకుంతల దుష్యంతుడి ప్రేమకావ్యాన్ని ప్రధానంగా తీసుకుని 'శాకుంతలం' పేరుతో మైథలాజికల్ రొమాంటిక్ డ్రామాని తెరకెక్కిస్తున్న విషయం తెలిపిందే. అత్యంత భారీ స్థాయిలో ఎపిక్ డ్రామాగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు.టైటిల్ పాత్రలో సమంత నటించగా దుష్యంతుడిగా మలయాళ నటుడు దేవ్ మోహన్ నటించారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. ఫస్ట్ లుక్ పోస్టర్ ని మాత్రమే ఇంత వరకు విడుదల చేసిన గుణశేఖర్ ఈ మూవీకి సంబంధించిన ఎలాంటి అప్ డేట్ ని ఇంత వరకు విడుదల చేయలేదు. సైలెంట్ గా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుతున్నారు. సినిమాకు సంబంధించిన ఎలాంటి ప్రకటన గుణశేఖర్ నుంచి రాకపోవడంతో శాకుంతలం గురించి ప్రేక్షకుల దాదాపుగా మర్చిపోయారు. ఈ నేపథ్యంలో బుధవారం దర్శకుడు గుణశేఖర్ ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు. ప్రతీ ఒక్కరికీ ప్రేమతో కూడిన విభిన్నమైన కథగా 'శాకుంతలం'ను అందించడానికి సిద్ధంగా వున్నానని చెప్పుకొచ్చారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో భాగంగా తుది మెరుగులు దిద్దుకుంటోందని సినిమా ప్రమోషన్స్ లో భాగంగా త్వరలోనే అందరిని కలవాలని ఎదురుచూస్తున్నానన్నారు. దీంతో సమంత ఫ్యాన్స్ హ్యాపీగా ఫీలవుతున్నారట. ఇదే సందర్భంగా దర్శకుడు గుణశేఖర్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్ గురించి వెల్లడించడం ఆసక్తికరంగా మారింది. 'శాకుంతలం' తరువాత 'హిరణ్యకశ్యప' ప్రాజెక్ట్ ని భారీ మాసీవ్ స్కేల్ లో చేయబోతున్నానని ప్రకటించి సర్ ప్రైజ్ చేశారు. 'శాకుంతలం' కు ముందు ఈ ప్రాజెక్ట్ నే గుణశేఖర్ చేయాలనుకున్న విషయం తెలిసిందే. రానా ప్రధాన పాత్రలో హాలీవుడ్ మేకర్స్ తో ఈ మూవీని అనుకున్నారు. అయితే కరోనా కారణంగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ అప్పుడున్న సమీకరణాల వల్ల దాన్ని పక్కన పెట్టి 'శాకుంతలం'ని సెట్స్ పైకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.'శాకుంతలం' షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ కానున్న నేపథ్యంలో గుణశేఖర్ మళ్లీ 'హిరణ్యకశ్యప'ని తెరపైకి తీసుకురాబోతున్నారు. 'హిరణ్యకశ్యప'తో నరసింహా అవతారాన్ని వెండితెరపై ఆవిష్కరిస్తానని ప్రామిస్ చేశాను. ఆ ప్రామిస్ ప్రకారమే ఈ ప్రాజెక్ట్ ని భారీ సంస్థలతో కలిసి తెరపైకి తీసుకురాబోతున్నానని గుణశేఖర్ బుధవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మరి ఈ ప్రాజెక్ట్ ముందు అనుకున్నట్టుగా రానాతో వుంటుందా? లేక చేతులు మారుతుందా? అన్నది వేచి చూడాల్సిందే.

# 'ఆదిపురుష్' 3డి టీజర్ రెడీ అవుతోందా?





దసరా సంబరాలకు సమయమాసన్నమైంది. వచ్చే నెలలోనే పండగ. ఇకనైనా 'ఆదిపురుష్ 3డి'కి సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటుందా? అంటూ ప్రభాస్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా వేచి చూస్తున్నారు. పెదనాన్న మరణంతో కలతకు గురైన ప్రభాస్ దీనినుంచి బయటపడటానికి కొంత సమయం పడుతుందనడంలో సందేహం లేదు. కానీ తన భారీ చిత్రాల షెడ్యూళ్లకు విఘాతం కలిగించే ఆలోచన అతడికి ఉండదు. ఆదిపురుష్ టాకీ పూర్తయి చాలా కాలమే అయ్యింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. భారతదేశంలో మునుపెన్నడూ చూడని కొత్త విజువల్స్ ని చూపించేందుకు ఓంరౌత్ తనవంతు ప్రయత్నంలో ఉన్నాడు. రామాయణం స్ఫూర్తితో శ్రీరాముని గాధను తెరపై ఆవిష్కరిస్తున్న ఓంరౌత్ ఇందులో రాముడితో పాటు సీత పాత్రను లక్ష్మణుడి పాత్రను అలాగే రావణుడి పాత్రను ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దారని కథనాలొస్తున్నాయి. ఇక ప్రచారానికి సమయమాసన్నమైంది. దసరాకి ముందే అంటే అక్టోబర్ 3న టీజర్ ని ఆవిష్కరిస్తారని తెలిసింది. ప్రస్తుతం టీజర్ కోసం పనులు పూర్తవుతున్నాయి. ఫైనల్ కట్ పనులను దర్శకుడు ఓం రౌత్ పర్యవేక్షిస్తున్నారు. భారీ వీఎఫ్ ఎక్స్ తో శ్రీరాముని పాత్రను ఈ టీజర్ లో పరిచయం చేస్తారని చెబుతున్నారు. ఇతర పాత్రల గ్లిమ్స్ ని కూడా ఆవిష్కరిస్తారా? అన్నదానికి ఓంరౌత్ సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. 2023 జనవరి 12 విడుదల దాదాపు ఖరారైంది. కానీ దీనిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంటుంది. ఇక ఓంరౌత్ తెరకెక్కించిన తానాజీ 3డి జనవరిలోనే విడుదై ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ప్రభాస్ వర్షం కూడా సంక్రాంతికే వచ్చి పెద్ద విజయం అందుకుంది. ఇలా సంక్రాంతి రిలీజ్ సెంటిమెంటుగా ఆదిపురుష్ టీమ్ కి కలిసొస్తుందనే భావిస్తున్నారు. ఇక ప్రభాస్ నటించిన ఈ సినిమా పాన్ ఇండియా లెవల్లో తెలుగు-తమిళం-హిందీ-మలయాళం-కన్నడంలో అత్యంత భారీగా విడుదల కానుంది. అదే క్రమంలో బాహుబలి 2 రికార్డుల్ని ఈ మూవీ బ్రేక్ చేస్తుందా? లేదా? అన్న చర్చ స్టార్టయింది. అయితే అక్టోబర్ 3న టీజర్ రాకతో ఈ చర్చ మరింత ఉధృతమవుతుందనడంలో సందేహం లేదు.

# మణీ సర్.. ఇలా అయితే కష్టం సర్!




ఏస్ డైరెక్టర్ మణిరత్నం దాదాపు 30 ఏళ్లుగా తన కలల ప్రాజెక్ట్ గా భావించిన 'పొన్నియిన్ సెల్వన్'ని తెరపైకి తీసుకురావాలని విశ్వప్రయాత్నాలు చేశారు. కమల్ – రజనీకాంత్ మొదలుకొని విజయ్ మహేష్ వల వరకు ట్రై చేశారు. అయితే ఫైనాన్షియర్ లు భారీ బడ్జెట్ ని పెట్టడానికి ధైర్యం చేయకపోవడంతో గత కొన్నేళ్లుగా మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ గా పిలుస్తున్న 'పొన్నియిన్ సెల్వన్' వార్తల్లో నిలుస్తూ వచ్చింది. ఎట్టకేలకు లైకా ప్రొడక్షన్స్ చేతులు కలపడంతో మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చింది. చియాన్ విక్రమ్ ఐశ్వర్యారాయ్ కార్తి జయం రవి త్రిష కీలక పాత్రల్లో నటించారు. మద్రాస్ టాకీస్ తో కలిసి లైకా ప్రొడక్షన్స్ ఈ మూవీని రెండు భాగాలుగా నిర్మించింది. ఏ. ఆర్. రెహమాన్ సంగీతం అందించిన ఈ మూవీ ఫస్ట్ పార్ట్ ని సెప్టెంబర్ 30న ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. టీజర్ లిరికల్ వీడియోలు రిలీజ్ కావడంతో కోలీవుడ్ లో 'బాహుబలి'ని మించిన సినిమా అంటూ తమిళ తంబీలు ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. తాజాగా సినిమా రిలీజ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా ట్రైలర్ ని కూడా రిలీజ్ చేసింది. దీంతో ఈ మూవీపై అంచనాలు మరింతగా పెరిగాయి. అయితే తెలుగులో మాత్రం ఈ మూవీకి కావాల్సినంత బజ్ క్రియేట్ కావడం లేదు. ప్రస్తుతం విజువల్ ఎక్స్ట్రావాంజాగా తెరకెక్కుతున్న పీరియాడిక్ సినిమాలకు ప్రేక్షకులు ఎట్రాక్ట్ అవుతున్నారు. అలాంటి సినిమాలకు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నారు. ఇదే విషయాన్ని గమనించి ఇంత కాలంగా ఎదురుచూసిన మణిరత్నం తన పంథాకు పూర్తి భిన్నంగా 'పొన్నియిన్ సెల్వన్' ని ఓ విజువల్ వండర్ గా తెరకెక్కించాడు. అయితే ఈ మూవీకి తెలుగులో మాత్రం బజ్ పెద్దగా వినిపించడం లేదు. కోలీవుడ్ లో భారీ హైప్ క్రియేట్ అయిన ఈ సినిమాకు అందులో సగం కూడా తెలుగులో బజ్ క్రియేట్ కాకపోవడం మేకర్స్ ని ఆందోళనకు గురిచేస్తోందట. ఈ మూవీని తెలుగులో స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు రిలీజ్ చేస్తున్నారు. తను కూడా ఇదే ఫీలవుతున్నాడట. ఏదైనా కొత్తగా ప్రమోషన్స్ ని స్టార్ట్ చేస్తే తప్ప తెలుగులో ఈ మూవీకి బజ్ క్రియేట్ చేయడం అసాధ్యం అని భావిస్తున్నాడట. దీంతో చాలా మంది తెలుగు మేకర్స్ తో పాటు మణిరత్నం అభిమానులు మణీ సర్.. ఇలా అయితే తెలుగులో కష్టం సర్! అని కామెంట్ లు చేస్తున్నారట.

# రెండు రోజుల ఆలస్యంగా మనముందుకు ముత్తు




శింబు హీరోగా రూపొందిన తమిళ్ మూవీ 'వెందు తనిన్దాతు కాడు' రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఈ సినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు స్రవంతి మూవీస్ వారు తీసుకు వచ్చేందుకు గాను హక్కులు తీసుకోవడం జరిగింది. చివరి నిమిషంలో తెలుగు రైట్స్ ను కొనుగోలు చేసినా కూడా తమిళ వర్షన్ విడుదల సమయం లోనే తెలుగు లో కూడా విడుదల చేస్తామని అన్నారు. డబ్బింగ్ కార్యక్రమాలతో పాటు తెలుగు లో విడుదల కోసం ఇతర కార్యక్రమాలు పూర్తి అవ్వలేదు. దాంతో సినిమా ను తమిళ వర్షన్ తో పాటు విడుదల చేయడం సాధ్యం కాదని స్రవంతి మూవీస్ వారు స్వయంగా ప్రకటించారు. ఈ సినిమాను తెలుగు లో లైఫ్ ఆఫ్ 'ముత్తు' అనే టైటిల్ తో విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు కూడా ఇక్కడ మొదలు పెట్టారు. తీరా సినిమా హడావుడిగా విడుదల చేస్తే డబ్బింగ్ క్వాలిటీ ఉండదని.. అలాగే కొన్ని ప్రధానంగా కనిపించే తమిళ అక్షరాలను మార్చాల్సిన అవసరం ఉంది కనుక రెండు రోజుల ఆలస్యంగా ముత్తు సినిమాను విడుదల చేయాలని స్రవంతి మూవీస్ వారు నిర్ణయించుకున్నట్లుగా సినీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. శింబు హీరోగా రూపొందిన ఈ సినిమా కు ప్రముఖ దర్శకుడు గౌతమ్ మీనన్ దర్శకత్వం వహించాడు. గతంలో గౌతమ్ మీనన్ మంచి సినిమాలను తెలుగు ప్రేక్షకులకు అందించాడు. కనుక ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా సినిమా ఉండే అవకాశం ఉందని మీడియా వారు కూడా నమ్మకంగా ఉన్న సమయంలో వాయిదా వేశారు. రేపు ముందుగా అనుకున్న ప్రకారం తమిళ వర్షన్ విడుదల కాబోతుంది. కానీ తెలుగు లో మాత్రం రెండు రోజుల ఆలస్యంగా అంటే శనివారం సినిమా విడుదల కాబోతుంది. ఇప్పటికే సినిమా యొక్క అడ్వాన్స్ బుకింగ్ మొదలు పెట్టారు. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద మొత్తంలోనే అడ్వాన్స్ బుకింగ్ అయ్యాయి. దాంతో ఇప్పుడు కాస్త గందరగోళం ఏర్పడింది. శనివారం అయినా విడుదల కన్ఫర్మ్ గా ఉంటుందా అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు.

# "సలార్" షూటింగ్ రీ స్టార్ట్ అప్పుడే!




యంగ్ రెబల్ స్టార్, పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్, కృష్ణం రాజు మృతి తో చాలా కష్టం సమయం ఎదుర్కొంటున్నాడు. పెద్ద దిక్కు ను కోల్పోవడం తో ప్రభాస్ ఇప్పుడప్పుడే సినిమా షూటింగ్ ను స్టార్ట్ చేసే ఆలోచనలో లేనట్లు తెలుస్తోంది. స్టార్ హీరో ఈరోజు నుండి సలార్ షూటింగ్ చేయాల్సి ఉంది. కానీ, ప్రభాస్ పరిస్థితిని చూసి సలార్ మేకర్స్ షూటింగ్ ని అక్టోబర్ నెలకు వాయిదా వేసినట్లు సమాచారం. శృతిహాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన పోస్టర్ ను ఇటీవల విడుదల చేయగా, దేశ వ్యాప్తంగా సెన్సేషన్ రెస్పాన్స్ వచ్చింది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com